నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

Friday 29-03-2024 Vol: 20 Issue: 1 Pages : 14 Rs 6.00








# Party Cadre is Strong Fort For Congress

## Party Workers Are Front Liners For Congress



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- The role of leaders is nominal
- Since ten years party cadre made the party to stand
- Even Telangana given, they stood for the party
- Don't play politics with opportunistic leaders
- If you open gates such leaders only in first line to join
- Where opportunities there present those leaders
- Strong party cadre leads the party to threshold of victory
- The mistakes of party leaders remain bane for the party
- Nobody may remain, party cadre stand like base
- Those come and go only work for their own sake
- If strong leaders present party never get defeated
- Only influence can't give victory
- Party workers role never be disregarded
- They brought the party into power after a decade

Scan QR to hear and read this news in our Natidhatri

Hyderbad,Netidhathri:

Those enter into your house neither friends nor relatives. In politics there is no chance for permanent enmity or friendship. Leaders may join or leave the party, but party cadre is life line for it. This is the fact that shall not forget in all times. Leaders may join or leave, but cadre remain constant with the party. This is all time unforgettable fact. When opened the gates, number of leaders from other parties may join. But it is the responsibility of Chief Minister Reveanth Reddy whom to allow and whom not to. Opportunistic leaders always are in search of their political growth. They won't bother about the party in which they are being continued. Those leaders who enjoyed the key posts in the party and left when it lost power are not at all useful for the party. Like in a family there may

2

FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News





# Party Cadre is Strong Fort For Congress

## Party Workers Are Front Liners For Congress



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- The role of leaders is nominal
- Since ten years party cadre made the party to stand
- Even Telangana given, they stood for the party
- Don't play politics with opportunistic leaders
- If you open gates such leaders only in first line to join
- Where opportunities there present those leaders
- Strong party cadre leads the party to threshold of victory
- The mistakes of party leaders remain bane for the party
- Nobody may remain, party cadre stand like base
- Those come and go only work for their own sake
- If strong leaders present party never get defeated
- Only influence can't give victory
- Party workers role never be disregarded
- They brought the party into power after a decade

Hyderbad,Netidhathri:

Those enter into your house neither friends nor relatives. In politics there is no chance for permanent enmity or friendship. Leaders may join or leave the party, but party cadre is life line for it. This is the fact that shall not forget in all times. Leaders may join or leave, but cadre remain constant with the party. This is all time unforgettable fact. When opened the gates, number of leaders from other parties may join. But it is the responsibility of Chief Minister Reveanth Reddy whom to allow and whom not to. Opportunistic leaders always are in search of their political growth. They won't bother about the party in which they are being continued. Those leaders who enjoyed the key posts in the party and left when it lost power are not at all useful for the party. Like in a family there may prevail different of opinions in a party. Such internal differences never lost long. They are temporary in nature. Those leaders, who went out leaving the party on its own fate, are not at all real well wishers but like visitors. So when you want to allow such leaders into the party fold, it is better to take the opinion of party cadre who continue to stand with party since ten years. Those who came from other parties work in favour of their followers but never bother about Congress workers. Real congress workers never become obedient to any such leader. They always look at the welfare and growth of the party. They will have self respect and maintain close relationship with party leaders. At the same time they maintain the grip on the party. This attitude of party workers is not acceptable to new leaders. They won't care the suggestions of such workers. Even they pretend to listen such advises, never heed them. Since ten years party workers worked hard for the sake of the party and went for house to house campaign during elections. They put all their efforts and worked hard for the victory of the Congress party. They will get recognition in those constituencies where party candidates emerged victories. In defeated constituencies and in the regions where migrated leaders got win, real party workers won't get any recognition. Such leaders always try to hurt the feelings of party cadre. Owing to 'Ghar vapasi' leaders, the leadership formed since ten years won't get either recognition or proper place in the party. Those leaders, who made re-entry into party after leaving it for long time, now will begin to harass those workers who remain in the party without going outside along with them. Of course this problem may not prevail in all parties. At district level party workers may not get recognition and they have to bow their heads before the new leaders. All these leads to create problems to party which gradually turn into halter for the party.

After the formation of Telangana, during the ten years period of BRS rule, the party workers who relentlessly worked hard are the real cadre for the party. Chief Minister Revanth Reddy shall encourage such workers. In previous Assembly elections party workers adjusted themselves, with the leaders who selected by the party to contest in respective constituencies. If you bring new leadership in defeated constituencies, such leaders will resort to suppress these party cadre that will cause mental agony for them. If Congress wants to lift its gates for other party leaders may cause for make empty BRS party. But, internally in Congress such leaders form one group and try to dominate others. For time being party cadre may accept this situation but in long run, they will not accept such leadership and the possibilities of turning against them will be more. Since ten years against whom they fought in elections and which leaders caused them to put in jails, campaigning in favour of their victory will cause for an embracing situation to the cadre. So Congress workers never accept to fight in favour of those leaders. They cannot accept the situation where they have to stand with folded hands in-front of such leaders who subjected them to torture. In order to avoid that embarrassment situation, they may look towards other parties and to those leaders who favourable towards them. This will cause total damage to party. To avoid this situation, Congress leadership shall take steps to protect its cadre by giving them some opportunities. Support them with some incentives recognising their services and gave them an opportunity to lead better life with some financial support through government schemes. Give promotion in party to encourage them to work with more dedication. Everywhere take steps to give preference to party machinery. This is essential for sustenance of party.

Opportunistic leaders always try to make their presence in the parties where favourable situation prevail. Such leaders never get a chance in the hearts of honest and hard working nature party cadre. With changing parties, they never prove themselves as truthful leaders and their fraudulent activities are never forgettable in nature. Praising those leaders whom you very much criticised during elections is not good on your part. So give chance to new generation and promote them as leaders at various levels depending on their ability. Like that creation of new leadership at all levels is essential to make strengthen the party. Don't give chance to old leadership treating them as new blood. Young generation will definitely become successful leaders to lead the party towards the goal of getting power. For this purpose party leadership shall give an opportunity to those young leaders who are shining in student politics. Get them trained as efficient leaders and make them like missile who can effectively make reach the party towards its goal. But it is not good to encourage other party leaders to join in the party. It will nothing but dubious for the party. During the period of United Andhra Pradesh, only young leaders fought against Congress and became success in their efforts. BRS also prepared the new leadership. In the name encouraging new leadership, if give chance to next generation of old leaders is not good for the party. If dynastic politics continue like that, when efficient party workers can get better chances in the party? Where they can get recognition for their services rendered to the party? Please don't make them again as slaves to the leaders. An average congress worker always fights for the sake of party, with eking life with minimum facilities. They give their relentless services want of nothing but recognition and promotion in the party. They never bow their head in front of any leader for their sake. At the same time they carefully observe that if the benefits of government introduced welfare schemes reaching the common people or not. Such a sacrificing nature remains them as worthful workers. So it is essential for Congress leadership to give proper recognition and promotion to party workers. Leaders always utilise the services of the workers and then leave them off. This is the nature of opportunistic leaders. So it is need of the hour to give more chances to Congress party cadre. This will give fruitful results in future politics, which in turn become benefit for the party.

Scan QR to hear and read this news in our Natidhatri

నేటిధాత్రి®
నిష్పక్షపాత వార్తల నిజరూపం
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES



# రికాంలేని రిజిస్ట్రార్ల ఆమ్యామ్యా!

## బాబు చాలా గొప్పోడు ఆదాయానికి మించిన ఆస్తుల్లో పేరున్నోడు.!



➤మాజీ మంత్రి అండదండలతో ఎదిగాడు.!
➤అక్రమ రిజిస్ట్రేషన్ లను సక్రమం చేశాడు దండుకున్నాడు.!
➤ప్రస్తుతం ఆ శాఖ మంత్రి ఆ జిల్లా మంత్రి అవ్వడం వల్ల భయపడుతున్నాడు.!
➤ప్రభుత్వం మారడంతో "క్యూ" కడుతున్న "బాబు" బాధితులు.!
మీ "నేటిధాత్రి" లో ఎక్స్ క్లూజివ్ గా త్వరలో

శుక్రవారం | 29-03-2024 | సంపుటి : 20 | సంచిక : 1 | పేజీలు : 14 | రూ॥ 6.00




మీరు మన నేటిధాత్రిలో
ఈ వార్తను వినడానికి,చదవడానికి
క్యూఆర్ ని స్కాన్ చేయ్యండి

# "ప్రసాద్ రెడ్డి"తో పోటీ పడలేం!

## కొండలాంటి 'పొంగులేటి'ని 'ఢీ' కొట్టలేం!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- ▸▸బలమైన కాంగ్రెస్ తో కలబడలేం.
- ▸▸ఖమ్మంలో కారు ప్రయాణం కష్టమే.
- ▸▸ఖమ్మం కమల వికాసం గగనమే.
- ▸▸ప్రతిపక్ష అభ్యర్థుల అంతరంగం
- ▸▸టికెట్ వద్దని మొరపెట్టుకున్నాం
- ▸▸చోద్యం చూడడానికి ప్రచారం చేస్తున్నాం.
- ▸▸పోటీలో వుండాలని మాత్రమే బరిలో నిలిచాం.
- ▸▸ప్రసాద్ రెడ్డితో పోటీ..పోశమ్మ గుడి ముందు పొట్టేలే..

హైదరాబాద్,నేటిధాత్రి:

ఖమ్మం జిల్లాలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ప్రకటనైతే జరిగింది కాని, పొంగులేటి ప్రసాద్‌రెడ్డితో పోటీ పడాలంటే జంకుతున్నారు. బిఆర్ఎస్, బిజేపిల అభ్యర్థులు తమకు కనీసం డిపాజిట్ అయినా దక్కుతుందా? అన్న సందేహం వ్యక్తం చేస్తున్నారు. తనకు వద్దని ఎంత వారించినా, మొత్తుకున్నా బిఆర్ఎస్ టికెట్ కేటాయించి, నిప్పులో తోసినంత పని చేసిందని నామా నాగేశ్వరరావు మధనపడుతున్నట్లు సమాచారం. ఖమ్మంలో గతంలో వున్న పరిస్టితులు ఇప్పుడు లేవన్న సంగతి తెలిసి కూడా ప్రసాద్ రెడ్డితో పోటీ పడడం అంటే పోషమ్మ గుడి ముందు పొట్టేలును కట్టేసినట్లే అని అనుకుంటున్నారట. గత మూడు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లాను ఊడ్చేసింది. ప్రతిపక్షాలకు స్ధానం లేకుండా చేసింది. బిఆర్ఎస్ పరిస్థితే అలా వుందంటే బిజేపి పరిస్దితి మరీ అద్వాహ్నంగా వుంది. ఎందుకంటే ఒక దశలో మంత్రి పొగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బిజేపి నేతలు ఎంత వేడుకున్నా, ఆయన ఆ పార్టీలో వెళ్లడానికి ఇష్టపడలేదు. ప్రజల నాడిని తెలిసిన నాయకుడుగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి మంచి పేరుంది.అందుకే బిఆర్ఎస్ నుంచి బైటకు వచ్చి, కాంగ్రెస్‌లో చేరారు. అందులోనూ ఎంతో చాణక్యం ప్రదర్శించారు. తన బలమేమిటో శాసనసభ ఎన్నికల్లో చూపించాడు. కాంగ్రెస్‌ను ఖమ్మం జిల్లాకు కంచుకోటను చేశాడు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీతో నిండిపోయిన ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌ను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంలో మంత్రి పొంగులేటి చేసిన కృషి అంతా ఇంతా కాదు. గత నాలుగు దశాబ్ధాల కాలంలో ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అంత శక్తివంతమైన నాయకుడు లేరు. ఈ మధ్య కాలంలో జిల్లాపై అంత పట్టున్న మరో నాయకుడు లేడు. గత శాసనసభ ఎన్నికల ముందు ఆయన చెప్పింది చేశాడు. బిఆర్ఎస్‌ను అసెంబ్లీ గేటును తాకనివ్వని శపథం చేశాడు. నిలబెట్టుకున్నాడు. అంతే కాదు కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో నిలబెట్టేంత పెద్ద సభను ఖమ్మంలో ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించే ప్రయత్నం గొప్పగా చేశాడు. గతంలో ఎన్నడూ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన సభ లాంటిది జరగలేదు. ఖమ్మం జిల్లాలోనే చరిత్రలోనే నిలిపిపోయేంత సభ ఏర్పాటు చేసి, పార్టీకి నభూతో నభవిష్యతి అన్న అనే రీతిలో ఊపు తెచ్చాడు. అదీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజకీయం. అలాంటి జిల్లాలో ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో ప్రతిపక్షాల పోటీ చేయడం అంటే తమను తాము నిర్వీర్యం చేసుకోవడమే తప్ప, మరొకటి కాదు.

**తమను కలుస్తున్న అనుచరులతో,పార్టీ శ్రేణులతో బిజేపి, బిఆర్ఎస్ అభ్యర్థులు భవిష్యత్తును ఊహించుకుంటేనే ముచ్చెమటలు పడుతున్నాయని అంటున్నారట.**

మిగతా 14వ పేజీలో

# నేటి ధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES




# రికాంలేని రిజిస్ట్రార్ల ఆమ్యామ్యానీ

## బాబు చాలా గొప్పోడు ఆదాయానికి మించిన ఆస్తుల్లో పేరునోడు.!

- మాజీ మంత్రి అండదండలతో ఎదిగాడు.!
- అక్రమ రిజిస్ట్రేషన్ లను సక్రమం చేశాడు దండుకున్నాడు.!
- ప్రస్తుతం ఆ శాఖ మంత్రి ఆ జిల్లా మంత్రి అవ్వడం వల్ల భయపడుతున్నాడు.!
- ప్రభుత్వం మారడంతో "క్యా" కడుతున్న "బాబు" బాధితులు.!

మీ "నేటిధాత్రి" లో ఎక్స్ క్లూజివ్ గా త్వరలో




శుక్రవారం | 29-03-2024 | సంపుటి : 20 | సంచిక : 1 | పేజీలు : 14 | రూ॥ 6.00




## సీజేఐ డీవై చంద్రచూడ్‌తో సీఎం రేవంత్ భేటీ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.
హైదరాబాద్‌లోని తాజ్‌ఫలక్‌నుమాలో సీజేఐతో భేటీ అయ్యారు. రాజేంద్రనగర్‌లో బుధవారం జరిగిన నూతన హైకోర్టు నిర్మాణానికి సీజేఐ డీవై చంద్రచూడ్ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సీజేఐని సీఎం రేవంత్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా హైకోర్టు నిర్మాణం గురించి వారి మధ్య కాసేపు చర్చ జరిగినట్లుగా తెలుస్తోంది.





# ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు



- రైతులు ఆగమైపోతున్నా పట్టింపులేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**సిరిసిల్ల,నేటిధాత్రి:**
కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య విధానాల వల్ల రైతులు ఆగమైపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సారంపల్లిలో ఇటీవల వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను కేటీఆర్ పరిశీలించారు. పంటల నష్టంపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైతుల్లో భరోసా నివండానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని, ఇప్పటిరకు చేయలేదని విమర్శించారు. రైతుబంధుకు కేసీఆర్ సర్కార్ రూ.7 వేల కోట్లు సిద్ధంచేసిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పంటసాయాన్ని ఆపిందని చెప్పారు. తాము రైతుల కోసం ఉంచిన డబ్బులను కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్లకు ఇచ్చిందన్నారు. కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, చివరికి వారిని కూడా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లర్లను రిపేర్ చేయడానికి రేవంత్ రెడ్డికి చేతకావడం లేదని విమర్శించారు.



## రేవంత్ రెడ్డి పక్కన ఉన్నోళ్లే ఫోన్ ట్యాపింగ్ చేశారు

### కాంగ్రెస్ నేత బక్క జడ్సన్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
తెలంగాణలో కొనసాగుతోన్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కాంగ్రెస్ నేత బక్క జడ్సన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పక్కన ఉన్నోళ్లే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని జడ్సన్ మీడియాకు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ 4 లక్షల సిమ్‌ల కొనుగోళ్ల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓఎస్‌డీ చంద్రశేఖర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి ఉన్నారు. సీపీ ఆఫీసుకు వెళ్లి 4 లక్షల సిమ్‌ల వ్యవహారం బయటపెట్టిన తర్వాత మాకే చుట్టుకునే అవకాశం ఉందని అలెర్ట్ అయ్యారు. తమకు విరుద్ధంగా మాట్లాడుతున్నాడని చెప్పి పార్టీకి 34 ఏళ్ల పాటు సుదీర్ఘ సేవలు అందించిన కాంగ్రెస్ దళిత నాయకుడైన తనకు షోకాజ్ నోటీసులు జారీ చేశారని జడ్సన్ ఆవేదన వ్యక్తం చేశారు.
తానేం పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదు. రాహుల్‌కు మోదీ శత్రువు. మన బ్యాంకు ఖాతాలన్నీ మోదీ సీజ్ చేశారు. అలాంటి మోదీని పట్టుకుని బడా భాయ్ అని అన్నది రేవంత్ రెడ్డినే కదా..? అది కదా యాంటీ అంటే..? వీటన్నింటికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఆత్మగౌరవం వదిలేసి బతకాలంటే తాను బతకలేను అని జడ్సన్ స్పష్టం చేశారు.

## దొంగ ఓట్లను ప్రేరేపించేలా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు.!!

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్న రేవంత్ రెడ్డి.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించాలని ప్రజలకు చెప్పకనే చెప్పారు. కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రేవంత్ మాటల్లోనే.. హైదరాబాద్‌లో ఉన్నాడా..? తాండూరులో ఉన్నాడా..? అని చెప్పి ప్రతి ఓటు లెక్కకట్టి చూసుకోవాలి. వాళ్లకు సమాచారం పంపాలి. ఎందుకంటే ఇత రాష్ట్రాల్లో వేర్వేరు తేదీల్లో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయి. మనకు మే 13న ఎన్నికలు ఉంటే.. మహారాష్ట్రన ఇంకో తారీఖు నాడు ఎన్నికలు ఉన్నాయి. కర్ణాటకలో ఏప్రిల్ 6న ఎన్నికలు ఉన్నాయి. మన చుట్టాలు కానీ, మనోడు కానీ కర్ణాటకలో ఉంటే అక్కడ ఎన్నికలు చూసుకోని, మళ్లా ఇక్కడ ఎన్నికలకు రావొచ్చు. మీరు అన్ని రకాలుగా ఓట్లను చేజారనివ్వకుండా కాపాడుకోవాలని ప్రజలకు రేవంత్ సూచించారు.





## బీజేపీ వస్తే ప్రాథమిక హక్కులు కోల్పోతాం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ నేత వివేక్ వెంకటస్వామి కుటుంబానికి పేద ప్రజల బాధలు తెలియవని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆస్తులు కాపాడుకోవడం వివేక్ వెంకటస్వామి కుటుంబం ఆరాటపడుతుందని విమర్శించారు. గోదావరిఖనిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాల్క సుమన్, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.
కేంద్రంలో బీజేపీ వస్తే ప్రాథమిక హక్కులు కోల్పోతామని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల తీసివేతకు కేంద్రం కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. బీజేపీ గెలిస్తే బహుజనులు సర్వహక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలో ఈడీ దాడులు సరికాదని అన్నారు. పంటలకు నీరందక రైతులు నష్టపోతున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ అంతా భూటకమని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను గద్దె దించాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కేజ్రీవాల్‌కు మరో నాలుగు రోజుల కస్టడీ

- ఏప్రిల్1న కోర్టు ముందు ప్రవేశ పెట్టాలని ఆదేశం
- దేశం ముందు ఆప్‌ను దోషిగా నిలబెట్టే ప్రయత్నం
- ఇదంతా రాజకీయ కుట్ర అన్న కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
దిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈడీ కస్టడీని దిల్లీ న్యాయస్థానం మరో నాలుగు రోజుల పాటు పొడిగించింది. ఏప్రిల్ 1వరకు ఆయన్ను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ నిర్ణయం వెల్లడించింది. గతంలో విధించిన ఏడు రోజుల కస్టడీ గురువారంతో ముగియడంతో ఈడీ అధికారులు ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట హాజరుపరిచారు. మద్యం కేసులో కేజ్రీవాల్‌ను ఇంకా విచారించేందుకు మరో ఏడు రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని ఈడీ కోరగా.. నాలుగు రోజుల పాటు కస్టడీకి అనుమతించారు. ఏప్రిల్ 1వ తేదీన ఉదయం 11గంటలకు తమ ఎదుట హాజరు పరచాలని ఆదేశించారు. కేజ్రీవాల్‌ను విచారించే సమయంలో ఐదు రోజులు స్టేట్‌మెంట్‌లను రికార్డు చేశామని.. ఆయన దాటవేత సమాధానాలను చెబుతున్నారని ఈడీ ఆరోపించింది. డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను ఆయన వెల్లడించలేదని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. అదే సమయంలో మరో ముగ్గురు వ్యక్తుల వాంగ్మూలాలను సైతం రికార్డు చేసినట్లు తెలిపింది. అంతకముందు కేజ్రీవాల్ స్వయంగా కోర్టులో తన వాదనలు వినిపించారు. ఈ కేసులో తన పేరును నలుగురు సాక్షులు మాత్రమే ప్రస్తావించారని.. ఒక సీఎంను అరెస్టు చేసేందుకు ఆ వాంగ్మూలాలే సరిపోతాయా? అని 'ఈడీ'ని ఉద్దేశించి ప్రశ్నించారు. దేశం ముందు 'ఆప్'ను ఓ అవినీతి పార్టీగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈడీ విచారణను ఎదుర్కొనేందుకు తాను సిద్ధమేనని ఈ సందర్భంగా కేజ్రీవాల్ అన్నారు. మార్చి 21న కేజ్రీవాల్‌ను 'ఈడీ' అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దిల్లీ మద్యం విధానం కేసు 'రాజకీయ కుట్ర' అని.. దీనికి ప్రజలే సమాధానం చెబుతారని సీఎం కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈడీ కస్టడీలో ఉన్న ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టులో నేడు హాజరుపరిచారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్తున్న సమయంలో అక్కడున్న విలేకరులతో ఆయన ఈవిధంగా వ్యాఖ్యానించారు.



## ఇంటర్ కాలేజీలకు సెలవులు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలోని ఇంటర్ కాలేజీలకు ఇంటర్మీడియట్ బోర్డు సెలవులు ప్రకటించింది. ఈ నెల 30వ తేదీ నుంచి మే 31వ తేదీ దాకా సెలవులు కొనసాగనున్నాయి. మళ్లీ జూన్ 1వ తేదీన కాలేజీలు తెరుచుకోనున్నాయి. ఈ సెలవులు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ ఇంటర్మీడియట్ కాలేజీలకు వర్తించనున్నాయి. ఇంటర్ బోర్డు ఆదేశాలను ఉల్లంఘించి కాలేజీలను నిర్వహించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఇంటర్ బోర్డు ఆదేశాలకు అనుగుణంగా అడ్మిషన్లు తీసుకోవాలని, ఆ తేదీలను ప్రకటించినప్పుడే ప్రవేశాల ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

## మార్చి మాసాంతంలో సూరీడి ప్రతాపం

### వడగాలులు వచ్చే ఛాన్స్ ..9 రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
దేశంలో మార్చి ఆఖరి వారంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే పరిస్థితులున్నాయి. వడగాలులకూ అవకాశాలున్నాయి. గతంలో మహారాష్ట్ర, బిహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనే మార్చి నెలలో 40 డిగ్రీలు నమోదయ్యేవి. ప్రస్తుతం దేశమంతటా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఆ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా సహా మొత్తం 9 రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశాలు కొంతమేర ఉన్నాయి. ఈ విషయాన్ని అమెరికా శాస్త్రవేత్తల బృందం '÷–లకైమేట్ సెంట్రల్' వెల్లడించింది. ఈ బృందం 1970 నుంచి ఇప్పటివరకు భారతదేశంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతల తీరుతెన్నుల్ని విశ్లేషించింది. దీని ప్రకారం.. ఉత్తర భారతం సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఉత్తరాదిలో శీతాకాలంలోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 1970లతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో 2.8, మిజోరంలో 1.9 డిగ్రీల సగటు ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి. దేశంలోని 51 నగరాల్లో మార్చి ఆఖరి వారంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరే అవకాశాలున్నాయని అమెరికా శాస్త్రవేత్తల బృందం పేర్కొంది. సాధారణంగా మార్చి నెలలో వడగాలులు రావడం చాలా అరుదు అని '÷–లకైమేట్ సెంట్రల్' ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆండ్యూ పర్షింగ్ పేర్కొన్నారు. అయితే గ్లోబల్ వార్మింగ్ పరిస్థితుల కారణంగా ప్రస్తుతం మార్చిలోనూ వడగాలులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈసారి ఈ నెల ఆఖరి వారంలోనూ వడగాలులు వచ్చే అవకాశం ఉందన్నారు. వేసవి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజలు తగిన విధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉష్ణోగ్రతల్లో పెరుగుదల, వడగాలులకు వాతావరణ పరిస్థితుల్లో మార్పులే కారణం. కర్బన ఉద్గారాలతో వాతావరణం వేడెక్కుతోంది. దేశంలో సగటు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.

## వివేక్ వెంకటస్వామికి పెద్దపల్లి సామంత రాజ్యం కాదు

### ఇచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం : బాల్క సుమన్ ఫైర్



**హైదరబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిందని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అన్నారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల మీద కాంగ్రెస్ కేసులు పెడుతుందని మండిపడ్డారు. గోదావరిఖనిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొప్పుల ఈశ్వర్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పెద్దపల్లిలో వివేక్ వెంకటస్వామి కుట్రలపై మండిపడ్డారు. వివేక్ కుటుంబం పెద్దపల్లిలో సామ్రాజ్యవాద విస్తరణకు కుట్ర చేస్తుందని బాల్క సుమన్ ఆరోపించారు. వ్యాపారాలు, పదవులు, ఆస్తులు కాపాడుకోవడానికి పెద్దపల్లిని వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. పెద్దపల్లి వివేక్ వెంకటస్వామికి సామంత రాజ్యం కాదని మండిపడ్డారు. వేల కోట్ల ఆస్తులున్న వివేక్ దమ్ముంటే జనరల్ సీట్లలో పోటీ చేయాలని సవాలు విసిరారు. పెద్దపల్లి ప్రాంత దళిత సామాజిక వర్గాలను వివేక్ కుటుంబం అణగదొక్కుతుందని అన్నారు

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
29-03-2024 శుక్రవారం

## నిమ్స్ లో చికిత్స పొందుతున్న జబ్బర్ ను పరామర్శిస్తున్న ఖాదర్ పాషా

**వనపర్తి నేటిదాత్రి:**
హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో సిపిఎం జిల్లా కార్యదర్శి. ఎండి జబ్బార్ ఊపిరితిత్తుల సమస్యతో చికిత్స పొందుతున్నారు వనపర్తి జిల్లా జన సమితి అధ్యక్షులు ఎం ఏ ఖాదర్ పాషా పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన వైద్యుల తో మాట్లాడి జబ్బార్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పీటీసీ

**చిట్యాల, నేటి ధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కైలాపుర్ గ్రామ వాస్తవ్యులు తాత వనమ్మ సమ్మయ్య గార్ల కుమారుడు కుమార్ యాదవ్ వెడ్స్ లావణ్య వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చిట్యాల జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఆయన వెంట పి ఎస్ సి ఎస్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు నాయకులు దనవెన రమేష్ కొడరి ఓదెలు సతీష్ తాత ఓదెలు నాగరాజ్ తదితరులు ఉన్నారు.














# ఘనం గా శ్రీ నాగులమ్మ కు సుంకు పండగ

- ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా పూజారుల పూజలు
- గండోర్రే గుట్ట వద్ద వనదేవతకు ప్రత్యేక పూజ
- అలరించిన ఆదివాసీ థింసా నృత్యాలు

**మంగపేట, నేటిధాత్రి:**
మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామం లో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ ను గురువారం రోజున ఘనం గా నిర్వహించారు.కార్యక్రమం లో భాగంగా గురువారం ఉదయం శ్రీ నాగులమ్మ మణి రూపం లో కొలువున్న గండోర్రే గుట్ట ప్రాంతానికి చేరుకున్న పూజారులు అమ్మవారికి సంబంధించిన పడ(గుహ) వద్ద పసుపు కుంకుమ లతో అలంకరించి పూజలు చేసారు.అనంతరం పాలయిగూడెం వద్ద ఉన్న గోదావరి నదికి డోలు వాయిద్యాల నడుమ శ్రీ నాగులమ్మ అమ్మవారికి సంబంధించిన ఏల్పుల జెండాలను తీసుకు వెళ్లి గోదావరి నది ప్రవహించే అంచున ఏడు జలకం బావులను(చెలిమె) లను ఏర్పరిచి పసుపు కుంకుమ మరియు వివిధ పుష్పాలతో ,పత్రాలతో పూజారులు పూజలు నిర్వహించారు.అనంతరం పవిత్ర జలాలతో స్నానాలు నిర్వహించారు.అనంతరం రాత్రి అమ్మవారికి సంబంధించిన ఏల్పుల యొక్క డాలు గుడ్డ కు వరి ధాన్యం తో సుంకు కార్యక్రమాన్ని రాత్రి 11.45 నిమిషాలకు "సుంకు " నిర్వహించి డాలు గుడ్డ చరిత్ర ను ఆదివాసీ పూజారి నాగుల శ్రీరాములు వివరిస్తారు.సుంకు పండగ లో సాంప్రదాయక ఆదివాసీ థింసా నృత్యాలు అలరించాయి.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యం లో నిర్వహించగా,పూజారులు ,వడ్డెలు బాడిశ నాగరమేష్,మడకం లక్ష్మయ్య,సోడి సత్యం ,మూయబోయిన శివ,కుర్సం పుల్లయ్య,ఈసం సమ్మక్క,కోర్స శ్రీకాంత్,చౌలం భవానీ,కట్టం సమ్మక్క,తుర్స చిన్నాబ్బాయి,సోడి శ్రీను,ఇర్ప రామకృష్ణ,కొమరం ధనలక్ష్మి,కొమరం పాపరావు,ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి,మడకం రాజేశ్వర్ రావు,కోర్స ముసలయ్య,కారం సాంబయ్య,మడకం రమేష్,కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు

## కల్యాణం కమనీయం శ్రీ పార్వతి రాజరాజేశుల కల్యాణం

- వేములవాడ రాజన్న ఆలయంలో అంగరంగ వైభవంగా స్వామివార్ల కల్యాణ మహోత్సవం
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు



**వేములవాడ, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణం అంగరంగా వైభవంగా కన్నుల పండువగా జరిగింది. వరుడు శ్రీ రాజరాజేశ్వర స్వామి, వధువు పార్వతి దేవి అమ్మవారిని మేళతాళలలో చైర్మన్ చాంబర్ ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కళ్యాణ వేదిక వద్ద వరకు ఎదుర్కొన్నారు. వరుడు తరుపున ఆలయ ఈఓ వధువు తరుపున అర్చకులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించగా, వరకట్నంగా 551 కోట్లు చెల్లిస్తామన్నారు. కన్యదాతలుగా అప్పల బీమా శంకర్ శర్మ ఇందిర లు వ్యవహరించారు. అంతకుముందు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ స్థాన చార్యులు అప్పాల భీమా శంకర్ శర్మ అధ్వర్యంలో అభిజిత్ లగ్న మూహుర్తమున ఉదయం 10 .55 నిమిషాల నుండి 12.05 నిమిషాల వరకు వేద మంత్రోచ్చారల తో శ్రీ స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిపించారు. మరో వైపు శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగుతుండగా శివ పార్వతులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకోని శివుడిని పెళ్లాడినట్లు స్మరించుకున్నారు. శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణ మహోత్సవం కు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తరుపున ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, అధికారులు మున్సిపల్ ఆఫీస్ నుండి మేళా తాళల మధ్య ఆలయంకు చేరుకుని స్వామి వారల కళ్యాణంకు పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణం తిలకించదానికి రాష్ట్రం నలుమూలల నుండి వేలాది గా భక్తులు శివపార్వుతులు తరలివచ్చారు. దీంతో రాజన్న ఆలయంతో పాటు ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయింది. దాదాపు 2 గంటల పాటు జరిగిన కళ్యాణాన్ని భక్తులు అసక్తిగా తిలకించారు. ప్రధానంగా కళ్యాణం జరిగేటప్పుడు శివ పార్వతులు చేతి లో త్రిశూలాను కదలిస్తూ, ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుని తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు.



## కాంగ్రెస్ పార్టీ భద్రాచలం పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులుగా షేక్ అలీమ్ నియామకం

- నియామక పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరన్న

**భద్రాచలం నేటిధాత్రి:**
భద్రాచలం పట్టణం ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ అలిము ను నియమిస్తూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదేం వీరయ్య నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచల పట్టణ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు అలిమ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పజెప్పిన ఆదివాసి ముద్దుబిడ్డ పొదెం వీరయ్య కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా వీరన్న నాయకత్వంలో పనిచేయడం ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా నా బాధ్యతను సమర్థవంతంగా అందరి సహకారంతో నెరవేరుస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మరియు డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..



## దివ్యాంగులకు ఈనెల 30న బస్సు పాసుల మేళా

**సిటీబ్యూరో, నేటిధాత్రి:**
గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఉన్నటువంటి దివ్యాం గులకు మనోహరాబాద్ మండల కార్యాలయంలో ఈనెల 30న బస్సు పాసుల స్పెషల్ క్యాంప్ మేళాను నిర్వహిస్తామని గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దివ్యాంగులకు బస్సు పాసులు జారీ చేస్తామని ఆయన తెలిపారు. మనోహరాబాద్, పాలాట, ధర్మరాజ పల్లి, కునాయిపల్లి, కూచారం, పోతారం, జీడిపల్లె, దండుపల్లి, లింగారెడ్డి పేట్, చాట్ల గౌరారం, కొండాపూర్, పరికి బండ, రామాయ పల్లి, రంగాయిపల్లి, ముప్పిరెడ్డి పల్లి, ఆగ్రహారం తదితర పరిసర ప్రాంతాల్లో నివసించే దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. దివ్యాంగులు వారితో పాటు ఒక పాస్‌ఫొటో, సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డ్, ఐడీ కార్డు, సర్వీస్ ఛార్జ్ రూ. 50 తీసుకురావాల్సి ఉంటుందని వివరించారు.



## వచ్చే ఎన్నికల్లో మతోన్మాద శక్తులను కట్టడి చేయాలి

- ఆవుల అశోక్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



**కారేపల్లి నేటిధాత్రి:**
దేశం ప్రశాంతంగా ఉండాలన్న కార్పొరేట్ దోపిడీని అడ్డుకోవాలన్న ప్రజలకు కనీస ప్రజాస్వామ్యమైన దక్కాలంటే ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ బిజెపిలను తిరిగి అధికారంలోకి రాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు గురువారం స్థానిక కారేపల్లి లో జరిగిన మండల స్థాయి ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ దేశమంతా అల్లర్లతో అల్లకల్లంగా మారుతుందని భవిష్యత్ తరాల మెదల్లో విష బీజాలు నాటే పని చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు 400 సీట్లు గెలిపిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని ని సిగ్గుగా ప్రకటిస్తున్న వైనాన్ని దేశ ప్రజలు పరిశీలించాలని ఆయన కోరారు .మన ధర్మాన్ని తీసుకొచ్చి ఫ్యూడల్ పద్ధతులుప్రవేశపెట్టాలని బిజెపి ప్రయత్నిస్తుందని, నల్ల డబ్బు బయటికి తీసుకొస్తానన్న మోడీ తీసుకురాక పోగా అధికారంలోకి వచ్చాక అవినీతిని చట్టబద్ధత కల్పించి ఎలక్ట్రో బాండ్ల రూపంలో వేలకోట్లు కార్పొరేట్ వ్యక్తుల దగ్గర నుంచి దండుకున్నారని ఆయన అన్నారు . ఆకలి సూచికలు దేశం 120 స్థానంలో ఉ ఒదని హ్యాపీ ఇండిపెండెన్స్ లో కూడా 125 స్థానంలో దేశం ఉందని ఇంత దరిద్రమైన పాలన అందిస్తున్న మోడీ సిగ్గు పడకు పోగా విశ్వగురు అని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశభక్తి ప్రజాతంత్ర వామపక్ష విప్లవ పార్టీలన్నీ పాసిస్ట్ బిజెపి ను ఓడించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్ మండల నాయకులు ధరావత్ సక్రు పులకాని సత్తిరెడ్డి వద్దే వెంకటేశ్వర్లు బాలు బిక్కసాని భాస్కర్ రావుల నాగేశ్వరరావు రంగ్య, చల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

- ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు గుర్జేపల్లి సుధాకర్ రెడ్డి

**భూపాలపల్లి, నేటిధాత్రి**
ఈనెల 30న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులను కార్మికులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఏఐటీయూసీ సీనియర్ మైనింగ్ స్టాఫ్ బ్రాంచ్ నాయకులు గుర్జేపల్లి సుధాకర్ రెడ్డి కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5 ఇంక్లైన్ లో కార్మికులను మైనింగ్ స్టాఫ్ సిబ్బందిని సుధాకర్ రెడ్డి కలిశారు. మైనింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని కార్మికులకు హామీ ఇచ్చారు. అట్లాగే ఈ నెల 31న జరిగే ట్రేడ్స్ మెన్ శిక్షణ తరగతులకు హాజరై శిక్షణ తరగతులు చెప్పే ప్రతి విషయాన్ని అవగతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ పి నారాయణమూర్తి, పి రామన్న, వై ప్రకాష్, కే తిరుపతిరెడ్డి, ఎం శ్రీనివాస్, బి బాబు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఎన్నికలు

- ఓటు హక్కు వినియోగించుకున్న బార్ అసోసియేషన్ నాయకులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఎన్నికలు 2024-25 సంవత్సరమునకు గాను ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ యొక్క ఎన్నికల జరుగుతన్నాయి. ఈ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో 70 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి కోసం ముగ్గురు పోటీ పడుతున్నారు. కార్యదర్శి పదవి కోసం ముగ్గురు సహాయ కార్యదర్శి కోసం నలుగురు పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షత కార్యదర్శి ఎవరు గెలుపొందుతారో సాయంత్రం ఫలితాలు వెలువడే అవకాశం ఉందని ఎన్నికల అధికారి తెలిపారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
29-03-2024 శుక్రవారం

## భవిష్యత్ లో మరిన్ని మెడల్స్ సాధించాలి : వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
థాయ్‌లాండ్‌లో మార్చి 10 – 17, 2024న సఫాన్ హిన్ స్టేడియంలో నిర్వహించిన వరల్డ్ జీత్ కునే దో స్పోర్ట్స్ కౌన్సిల్‌లో 6వ అంతర్జాతీయ థాయ్ మార్షల్ ఆర్ట్స్ గేమ్స్‌లో పూర్తి కాంటాక్ట్ ఫైట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన మిస్టర్ రైలా విశా ల్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు శాలు వతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాల్ గోల్డ్ మెడల్ సాధించి హైదరాబాద్ నగరా నికి పేరు తెచ్చారని,భవిష్యత్ లో మరిన్ని మెడల్స్ సాధించా లని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో మాస్టర్ ఇప్ప రవీందర్, సంతోష్,ప్ర వీణ్ ఉన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణములో జరిగేటట్లు చూడాలి



**కమలా పూర్ (హన్మకొండ), నేటిధాత్రి:**
త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నిక లు మండలంలో ప్రశాంత వాతావరణ ములో జరిగేటట్లు చర్యలు తీసుకోవాల ని కాజీపేట ఏసిపి పుప్పాల తిరుమల్ కమలా పూర్ పోలీస్‌లను ఆదేశించారు. గురువారం కమలా పూర్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన ఆయన సిబ్బందికి ఎన్నిక ల గురించి తగు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. మండల కేంద్రం,ఉ ప్పల్,తదితర గ్రామాల్లో గల పోలింగ్ స్టేషన్లు,పాఠశాల భవనాలు పరిశీలించి ఎన్నికల సమయములో ఓటింగ్ ప్రక్రి యకు ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని,విద్యుత్,నీరు,రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వీటితో పాటు కన్నూర్ గ్రామములోని అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో సిఐ హరికృష్ణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి

## బల్దియా అధికారులకు కాలనీ వాసుల విజ్ఞప్తి

**నేటిధాత్రి, వరంగల్ :**
వరంగల్ 12వ డివిజన్ పరిధిలోని 100ఫీట్ల రోడ్డులో, కొందరు వ్యక్తులు రోడ్డు కబ్జా చేశారని కాలనీ వాసులు మీడియాతో మాట్లాడారు. 100 ఫీట్ల రోడ్డు పక్కన కాలనీకి వెళ్ళే దారి కబ్జా చేశారని, వెనకాల ఉండే కాలనీ కుటుంబాలు చేసిన పిర్యాదు మేరకు స్పందించిన మున్సిపల్ అధికారులు. అక్రమ కట్టడం కూల్చివేతకై అధికారులు జెసిబితో రాగా, కబ్జాదారులు పెద్ద ఎత్తున గుమిగూడి, ఇదేంటి అని అడిగిన వారిపైన, మున్సిపల్ అధికారులపై మనుషుల్ని తీసుకువచ్చి బెదిరించినట్లు బాధితులు మీడియాతో తెలిపారు. ఎనుమాముల పోలీసు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో రెండు సార్లు 100 ఫీట్ల రోడ్డుకు గల దారిని కబ్జా చేసిన విషయం తెలుసుకున్న కాలనీ వాసులు పిర్యాదు చేశారు, పిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు కూల గొట్టి వెళ్ళారని అని అన్నారు. మళ్ళీ రాత్రికి రాత్రే గోడలు కట్టి దానికి తోడు అక్రమంగా బిల్డింగ్ పెర్మిషన్ తెచ్చుకొని ఇబ్బందులకు గురి చేస్తున్న కబ్జారాయుల్ల పైన చర్య తీసుకోవాలని స్థానికుల డిమాండ్. జాగకు సంబంధం లేని వ్యక్తులను, కూలీ పని చేస్తున్న వారిని తెచ్చి అక్కడ నిలబెట్టి వచ్చిన మున్సిపల్ అధికారులను పని చేయకుండా అడ్డుకుంటున్న కబ్జారాయుల్ల పైన చర్యలు



తీసుకోవాలని, లేని యెడల వరంగల్ పోలీస్ కమిషనర్‌కు పిర్యాదు చేస్తాం అని కాలనీ వాసులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. కబ్జా నిర్మాణం తొలగించి రోడ్డు ఉండేలా చేస్తారా లేదా అనేది వేచి చూడాలి.

## పలు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యన్న



**శాయంపేట నేటిధాత్రి :**
హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో గల వివిధ గ్రామాలలో వేడుకలకు హాజరైన భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మండల కేంద్రంలో భాసాని రమ-రమేష్ కూతురు వివాహం మరియు హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన గుండెకారి యువరాణి-రాజేందర్ కుమారుడి వివాహం,గంగిరేణి గూడెం చెందిన రాపర్తి స్వరూప రమేష్ కూతురు వివాహానికి హాజరైనారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు , గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్‌లో భారాస దే విజయం

### బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్



**కమలాపూర్ (హన్మకొండ), నేటిధాత్రి :**
త్వరలో జరగనున్న ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటరీ అభ్యర్థిగా బారాస తరుపున పోటీ చేస్తున్న వినోద్ కుమార్ అత్యధిక మెజారిటీ తో విజయం సాధిస్తాడని బీఆరెస్వి రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన ఒక వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినోద్ కుమార్ విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని,ప్రస్తుత పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ నియోజక వర్గ అభివృద్ధి నీ పట్టించుకోలేదని,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వున్న నియోజక వర్గ అబివృద్ధికి ఏ మాత్రం నిధులు తీసుకురాలేదు అని విమర్శించారు. రాష్ట్ర ములో కల్లి బొల్లి మాటలతో అధికారం చే పట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని,అన్ని వర్గాల ప్రజలు ఆందోళన చెందుతున్నారని,పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి సర్కారుకు తెలంగాణ ప్రజలు తగు గుణపాఠం చెబుతారని విశ్వాసం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమములో సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు,వైస్ చైర్మన్ ఇంద్రసెనారెడ్డి,తక్కల్ల పల్లి సత్యనారాయణ రావు,మారపెల్లి నవీన్,లాందిగే లక్ష్మణ్ రావు,తడక శ్రీకాంత్,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ101ఏ, హరిప్రియా ఫీడ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**నేటిధాత్రి, డెస్క్ :**
వేసవిలో బాటసారులకు దాహార్తి తీర్చడానికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ101ఏ మరియు హరిప్రియా ఫీడ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివెంద్రం ప్రారంభ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ విడియాల నూతన్ కుమార్, గుండా అమర్ నాథ్, వేములపల్లి సునిల్ గారు పాల్గొన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం రైల్వే ప్రయాణికులు దాహం తీర్చుకోవడానికి ఎంతగానో దోహదం పడుతుందని గుండా అమర్ నాథ్ గుప్తా తెలిపారు. వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి తాము ఏర్పాటు చేసిన చలివేంద్రంలో చల్లని 80 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్వో వాటర్ అందు బాటులో ఉంటుందని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ చలివేంద్రం ప్రజలకు సేవలను అందిస్తుందని నిర్వాహకులు వేములపల్లి సునిల్ తెలిపారు.

## భాధిత కుటుంబాలకు పూర్ణచారి ఆర్థిక సహాయం



**పరకాల, నేటిధాత్రి:**
హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీకి చెందిన తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి పరకాల పట్టణం 10 వ వార్డు మాదారం కాలనీకి చెందిన సుదమల్ల స్వప్న,20 వార్డుకు చెందిన బండారు కన్నయ్య ఇటీవల మృతిచెందిగా వారి కుటుంబాలకు గురువారం రోజు పరకాల పట్టణ తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఒక్కొక్కరికి 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణానికి చెందిన ఏ వార్డులో అయినా ఆపద ఉంటే నేనున్నా అంటూ ముందుంటాడు పూర్ణచారి ప్రాజా సేవలో ముందుకు సాగుతున్న పూర్ణ చారిని పరకాల ప్రజలు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసల పర్వం

### ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలు అభివృద్ధికీ నిదర్శనం



**శాయంపేట, నేటిధాత్రి:**
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు పలు పార్టీ కార్యకర్తలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి వలసలుగా వస్తున్నారని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల పరిధిలోని శాయంపేట మాందారి పేట ,కొప్పుల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రానికి తరలివచ్చి ఎమ్మెల్యే సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకురావడానికి కృషి చేస్తానని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రికి సౌకర్యాలు కల్పిస్తున్నాను. 124 చెరువులు వర్షాకాలానికి దెబ్బతిన్నాయి వాటికి 122 చెరువులు అనుమతులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు మిగిలినవన్నీ చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మండల కేంద్రానికి 108 సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు రానున్న ఎన్నికల్లో అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రికి మన్నలను పొందాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ,అన్ని గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



**నిజాంపేట: నేటిధాత్రి :**
పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పలు పార్టీలు ఆయా పార్టీల అభ్యర్థులను ఖరారు చేశారు.. కాగా తాజాగా కాంగ్రెస్ పార్టీ నుండి నీలం మధుకి ఎంపీ టికెట్ కాంగ్రెస్ పార్టీ కేటాయిం చడం జరిగింది. ఈ మేరకు నిజాంపేట మండల ఎంఎస్ఎస్ ఓ ఉపాధ్యక్షుడు గుమ్మల అజయ్ పార్లమెంట్ ఎన్నికల్లో నీలం మధు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ బిడ్డ అయిన నీలం మధుకు టికెట్ కేటాయించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని కులాలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు . నీలం మధుకు టికెట్ కేటాయించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## డా.రామకృష్ణకు ఎంపీ టికెట్ ఇవ్వాలి

### ఉమ్మడి వరంగల్ జిల్లా క్రైస్తవుల అసోసియేషన్



**వరంగల్, నేటిధాత్రి:**
హనుమకొండ ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో ట్రైసిటి క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా క్రైస్తవ అసోసియేషన్స్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు ట్రైసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ పాస్టర్ ఐజాక్ ఉపాధ్యక్షులు రెవరెండ్ పాస్టర్ జోసఫ్ ప్రభాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ట్రైసిటి క్రిస్టియన్ ఫెలోషిప్ మరియు ఆల్ క్రిస్టియన్ అసోసియేషన్స్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కు వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని ఏఐసీసీ పెద్దలు సోనియా గాంధీ, మల్లికార్జున కర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు సురేఖ, సీతక్క మరియు ఎమ్మెల్యేలను కోరారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో మూడున్నర లక్షల ఓట్లు దళిత క్రైస్తవులవి వున్నాయి. రామకృష్ణ కు టికెట్ ఇస్తే అందరం సహకారం చేస్తామన్నారు. పెరుమాండ్ల రామకృష్ణ పేదల డాక్టర్‌గా విద్యావంతుడిగా వరంగల్ వాసిగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతి గ్రామం ప్రతి పట్టణంలో జరుగుతున్న గత ప్రభుత్వంలో అక్రమాల మీద గత ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజలకు చేరువలో ఉండి ప్రజల కష్టసుఖాలను తెలిసిన వ్యక్తిగా రామకృష్ణ బడుగు బలహీన వర్గాల అందుబాటులో ఉంటూ ప్రజల గురించి పరితపించే వ్యక్తిగా హైదరాబాదులోని గల గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ వరంగల్లో కీలక పాత్ర పోషించారు శాసనసభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ పరిధిలో క్రైస్తవులందరినీ ఏకతాటి మీది తీసుకువచ్చి వరంగల్ ఎమ్మెల్యేల గెలుపులో తనవంతు బాధ్యతగా కష్టపడ్డాడు. ఇలాంటి నాయకుడికి టికెట్ ఇవ్వాలని ఉమ్మడి వరంగల్ జిల్లా క్రైస్తవులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ట్రై సిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ డా. దామేర ఐజాక్, ఉపాధ్యక్షులు రెవరెండ్ డా. ఎం జోసఫ్ ప్రభాకర్, ఇంచార్జ్ సెక్రెటరీ సువర్ణ రాజ్, జాయింట్ సెక్రెటరీ ఎం.వి లాజరెస్ (సీబీసీ), జాయింట్ సెక్రెటరీ తాళ్ల పెల్లి ప్రసంగి, ఈసీ మెంబర్ రెవరెండ్ యూ. డేవిడ్, ఈసీ మెంబర్ పాస్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు అందించేందుకు గత ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపలేదు

### ఏర్ వాల్ నీ ఓపెన్ చేసి నీటిని విడుదల చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, నేటిధాత్రి :**
గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ రైతులకు సాగు నీరు అందించే ప్రయత్నం చేయలేదు అని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో నీటి ఎద్దడి ఉన్న రైతులకు సాగు నీరు అందిస్తున్నం అని,ఏర్ వాల్ నీ ఓపెన్ చేసి నీటిని విడుదల చేసిన సందర్భంగా ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ అన్నారు ,ధర్మపురి నియోజక వర్గం ధర్మారం మండలం మేడారం రిజర్వాయర్ నుండి ఎల్లంపెల్లి పైప్ లైన్ ద్వారా ధర్మారం మండలం





మల్లాపూర్ గ్రామ ప్రజలకు సాగు,త్రాగు నీరు అందించేందుకు బైరెడ్డి పల్లె వద్ద గల పైప్ లైన్ ఏర్ వాల్ నీ ఓపెన్ చేసి నీటిని విడుదల చేసిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో మంత్రి గా ఉన్న కొప్పుల ఈశ్వర్ ఏనాడు రైతులకు సాగు నీరు అందించే ప్రయత్నం కూడా చేయలేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంత నీటి ఎద్దడి ఉన్నప్పటికీ రైతులకు సాగు నీరు అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మరియు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ రోజు రైతులకు సాగు నీటిని విడుదల చేయడం జరిగిందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి గారికి మరియు ఇరిగేషన్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని,త్వరలోనే ధర్మపురి నియోజక వర్గ ప్రజానీకానికి సాగు నీరు, త్రాగు నీరు అందించే విషయంలో శాశ్వత పరిష్కారం చూపుతామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఎన్నికల నేపథ్యంలో పోలీస్ స్టేషన్లను సందర్శించిన అనురాధ ఐపిఎస్

### విధులు విధానాల గురించి పోలీస్ అధికారులకు అవగాహన కల్పించిన అధికారి డాక్టర్ బి అనురాధ ఐపిఎస్

**చేర్యాల, నేటిధాత్రి:**
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి పోలీస్ స్టేషన్లను సందర్శించి పోలీస్ అధికారులను సిబ్బందికి నిర్వహించవలసిన విధులు విధానాల గురించి అవగాహన కల్పించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్., మేడమ్ హుస్నాబాద్ ఏసీపి సతీష్, చేర్యాల సిఐ శ్రీను,ఎస్ఐ దామోదర్, మద్దూర్ ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గురించి,నార్మల్ పోలింగ్ కేంద్రాల గురించి, అడిగి తెలుసుకుని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్య గురించి, పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిన నుండి ఈరోజు వరకు బైండోవర్ కేసుల గురించి, నాందేలబుల్ వారెంట్ ఎగ్జిక్యూటివ్, ప్రైవేట్ గన్ డిపాజిట్, సీజ్ చేసిన డబ్బులు, ఫ్లాగ్ మార్చ్, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ గురించి అడిగి తెలుసుకున్నారు. శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలి. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణకు అన్ని రకాలుగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. కమిషనర్ మేడం రిసెప్షన్, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, మరియు స్టేషన్లలో ఉన్న రికార్డ్స్ ను, విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ సిస్టం ఏ విధంగా పనిచేస్తుందో పరిశీలించారు. మరియు పెండింగ్ ఉన్న సిడి ఫైల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్., మేడమ్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు సిబ్బంది ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహించాలని సూచించారు. (విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్లకు అందరికీ బుక్స్ ఇవ్వడం జరిగింది. వారం రోజులలో సంబంధిత గ్రామాలకు చెందిన సమాచారాన్ని బుక్స్ లో పొందుపరచాలని తెలిపారు. రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించాలని గ్రామాలలో ఏం జరుగుతుంది అనే సమాచారాన్ని సేకరించాలని గ్రామంలో ఉన్న పెద్దలు యువకులతో కలిసి వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని ఏదైనా సమాచారం ఉంటే వాట్సప్ గ్రూపులలో పంపించాలని సూచించారు.
ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలని తెలిపారు.
పోలీస్ అధికారులు సిబ్బంది ఒక కుటుంబం గా సమిష్టిగా విధులు నిర్వహించినప్పుడు మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంచుకోవాలని సూచించారు. ప్రజల యొక్క సమస్యలు తీర్చడానికి ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండే విధులు నిర్వహించాలని సూచించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా సంబంధిత విపిఓ ప్రత్యేక ఇన్ఫర్మేషన్ వ్యవస్థను





రూపొందించుకోవాలని తెలిపారు. ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా అరికట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల వేల ప్రజల్లో నమ్మకాన్ని దైర్యాన్ని కలిగించడంలో ముఖ్యమైన పాత్రని వహించాలి ఫ్రీ అండ్ ఫేర్ గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలి. ఎన్నికల సందర్భంగా పోలీస్ సిబ్బంది చేయాల్సిన మరియు చేయకూడని విధుల గురించి వివరించారు. క్రిటికల్, నార్మల్ గ్రామాల గురించి, మరియు ట్రబుల్ మంగర్స్, పాత నేరస్తుల గురించి మరియు గత ఎన్నికలలో నేరాలు చేసిన వ్యక్తుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు.
ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల సమయంలో గోడవలను సృష్టించే వ్యక్తులను గుర్తించాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని. ముఖ్యంగా ఎన్నికల వేళ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ఏవరైనా పాల్పడితె వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లను మభ్యపెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం

- భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సంబంధిత అధికారులకు ఆదేశించారు.
- సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో





**భద్రాచలం, నేటిధాత్రి:**

శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంబంధిత అధికారులతో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణ మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించడం జరిగిందని, ప్రతి సెక్టార్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తుల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు అన్నారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా ప్రత్యేక అధికారులు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేట్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించడం జరిగిందని అదేవిధంగా ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని అన్నారు. సెక్టర్ లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని అలాగే ఇప్పటివరకు విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తామని పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించడం జరిగినందున దానికి సంబంధించిన అధికారులను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దాదాపు 200 మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినందున ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అలాగే రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ తేలు ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాల పంపిణీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయము భద్రాచలం నుండి జారీ చేయడమైనది

# నివాళులర్పించిన జడ్పీటీసీ

**చిట్యాల, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జుకల్ గ్రామ మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్ తండ్రి క్రి:శె పుట్టపాక రాజయ్య సంవత్సరికంకు హాజరై వారి చిత్రపటానికి పూలతో నివాళి అర్పించిన చిట్యాల జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి , ఎంపీటీసీ జంబుల తిరుపతి టిఆర్ఎస్ నాయకులు పువ్వాడ వెంకన్న, గుర్రం మహేందర్, మాజీ ఉపసర్పంచ్ చాడ ఆనంద్ రెడ్డి, తిరుపతి రెడ్డి ,రాజు తదితరులు పాల్గొన్నారు.



# సిమెంట్ రోడ్ల కాంట్రాక్టర్ల కాసులకు కక్కుర్తి పడుతూ గుత్తేదారులకు వత్తాసు పలుకుతున్న

- ఎఈ వరలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన బోల్లంపల్లి సంతోష్ గౌడ్



**ముత్తారం, నేటిధాత్రి:**

ముత్తారం పంచాయతీరాజ్ ఏఈ పై చర్యలు తీసుకుంటూ నాణ్యత తో కూడిన సీసీ రోడ్లు వేసేలా చూడాలని పెద్దపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫిర్యాదు ముత్తారం మండల పరిధిలోని ఎన్ఆర్ఈజీఎస్ పనులు నాణ్యతలేని మెటీరియల్ జరుగుతున్నాయని, భారీ అవినీతి చోటుచేసుకుందన్నారు. ఉపయోగించాల్సిన వైబ్రేటింగ్ యంత్రాన్ని ఉపయోగించటం లేదన్నారు 2. రోడ్డు వేయడంలో ఇసుకను ఎక్కువగా వాడుతున్నారని కాంక్రీటు కంకరను తక్కువగా ఉపయోగిస్తారు. 3. నాణ్యమైన మెటీరియల్ రోడ్డు 7 అంచులలో ఎక్కువగా ఉపయోగించబడుతుంది రహదారి మధ్యలో 3 ఇంచులు వేస్తున్నారు, 4. సరైన తనిఖీ చేయని పిఆర్ ఎఈ వరలక్ష్మి, 5. రోడ్డు వేయడానికి ముందు రోడ్డుపై రాతి చిప్ప వేయటం లేదు. 6. నాణ్యతతో కూడిన రోడ్ల గురించి ప్రజలు అధికారులను అడిగినప్పుడు వారు ఫిల్తీ భాషలో దుర్భాషలాడారు నిష్పక్షపాతంగా వివక్ష చూపుతూ కాంట్రాక్టర్స్ వత్తాసు పలుకుతున్న ఎఈ వరలక్ష్మి 7. సరైన నీటి క్యూరింగ్ కూడ చేస్తలేరు 8. సిమెంట్ మెటీరియల్లో రోడ్లు వేయడంలో తక్కువ స్థాయి నాణ్యతను ఉపయోగిస్తున్నారనీ బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్. ఆవేదన వ్యక్తం చేస్తూ ముత్తారం పీఆర్ ఎఈ వరలక్ష్మి పైన చర్యలు చెపట్టాలని డిమాండ్ చేశారు ,

# బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా విజయం సాధించిన గడికొప్పుల కిరణ్

**లక్షట్ పేట్ మంచిర్యాల నేటిధాత్రి:**

బార్ ఆసోసియేషన్ ఎన్నికల్లో 36 ఓట్లు పోలింగ్ నమోదు కాగా అధ్యక్షునిగా పోటీ చేసిన గడికొప్పుల కిరణ్ కు 19 ఓట్లు రాగా అక్కల శ్రీధర్ కు 17 ఓట్లు పోలయినాయి. దీంతో రెండు ఓట్లు మెజారిటీతో గడికప్పుల కిరణ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక అయినారు. ఈ ఎన్నికలలో జాయింట్ సెక్రటరీగా న్యాయవాది నలినీకాంత్ విజయం సాధించారు. న్యాయవాది నలినీకాంత్ కు 25 ఓట్లు సాధించగా, న్యాయవాది తిప్పని రవికి 10 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లలేదు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన గడికప్పుల కిరణ్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.



# పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న గండ్ర పద్మ



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**

భూపాలపల్లి నియోజకవర్గంలోని పలువురు ఆత్మీయులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల వివాహ వేడుకలకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సతీమణి గణపురం జడ్పిటిసి గండ్ర పద్మ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన తూముల సదయ్య కూతురు వివాహ వేడుకలకు హాజరైన గండ్ర పద్మ పోతుగల్లు గ్రామానికి చెందిన చింతల రమేష్ కూతురు వివాహ వేడుకలు మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్ లో, ఇస్సిపేట గ్రామానికి చెందిన అంబాల శ్రీనివాస్ కూతురు వివాహ వేడుకలు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్ లో, గణేష్ పల్లి గ్రామానికి చెందిన తిప్పని రాజేశ్వర్ రావు కూతురు వివాహ వేడుకలు తన స్వగృహంలో, పర్లపల్లి గ్రామానికి చెందిన బోయిని మల్లయ్య కుమారుడి రిసెప్షన్ వేడుకలు తన స్వగృహంలో, అలాగే పర్లపల్లి గ్రామానికి చెందిన గాదం కుమారస్వామి కూతురు వేడుకలు తన స్వగృహంలో జరుగగా..పలు వివాహ వేడుకలకు హాజరైన గండ్ర పద్మ నూతన వధూవరులను ఆశీర్వదించి..అక్షింతలు వేశారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు కలకాలం పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, జిల్లా పాపలతో, సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము మొహమ్మద్ రఫీ మంగళపల్లి శ్రీనివాస్ దాన వీణ మొగిలి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మాజీ ఉపసర్పంచ్ పై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

**నిజాంపేట: నేటిదాత్రి:**

నిజాంపేట గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ కొమ్మాట బాబు పై దాడి చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి టీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ముత్యాల భూపాల్, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర లింగం లు అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో నేటికీ దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని మండల కేంద్రంలో ఒక స్థల వివాదంలో తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మాట బాబుపై కులం పేరుతో దూషించి దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. ఈ దాడి పై పోలీసులు వెంటనే సమగ్ర విచారణ జరిపి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి దాడులు పునరావృతం జరగకుండా చూడాలని హెచ్చరించారు. ఇట్టి విషయంపై స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డికి వివరణ అడగగా బాధితుడు కొమ్మాట బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమల్లు మెదక్ జిల్లా అధ్యక్షుడు పిల్లుట్ల రాములు, దప్పు శ్రీనివాస్, ఎల్లయ్య, కొమ్మట సందీప్, తదితరులు పాల్గొన్నారు.






# జాతర విజయవంతం చేసిన అధికారులకు భక్తులకు ధన్యవాదాలు

**భూపాలపల్లి, నేటిధాత్రి:**

రేగొండ మండలం కోటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతర సందర్భంగా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా విజయవంతంగా సేవలందించిన రేగొండ ఎస్సై చిట్యాల సిఐ కి ఎస్ఐ పోలీస్ సిబ్బందికి అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు. అలాగే స్కౌట్ భూపాలపల్లి వారికీ ధన్యవాదములు ఇంకా పారిశుధ్య సిబ్బందికి, గ్రామ పంచాయతీ సిబ్బందికి, ఆలయ సిబ్బందికి, అర్చకులకు, వేద పండితులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అలాగే కరెంట్ సిబ్బందికి, లైటింగ్ వారికీ, వాటర్ సప్లై వారికీ డెకరేషన్ వారికీ పేరు పేరున ధన్యవాదములు ఆలయ కమిటీ చైర్మన్ ముల్కనూరి, బిక్షపతి ఆలయ సిబ్బంది



# న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా మోహన్ కుమార్ యాదవ్ విజయం



**వనపర్తి నేటిదాత్రి:**

వాదుల సంఘం అధ్యక్షునిగా సి మోహన్ కుమార్ యాదవ్ గెలుపొందారని ఎన్నికల అధికారులు ఉత్తరయ్య రఘు ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు . ప్రధాన కార్యదర్శిగా బాల నాగయ్య మహిళా ప్రతినిధిగా శ్రీదేవి ఎన్నికలలో విజయం సాధించారని వారు తెలిపారు . పోటీలో ఎవరు లేకపోవడంతో ఉపాధ్యక్షులుగా దేగల కృష్ణయ్య జె బ్రహ్మయ్య చారి సహాయ కార్యదర్శిగా పి శంకర్ కోశాధికారిగా ఎం ఆంజనేయులు క్రీడల అధికారిగా ఎన్ రందూలి గ్రంథాలయ కార్యదర్శిగా ఎం కృష్ణయ్య కార్యవర్గ సభ్యులుగా రాజి రియాజ్ అహ్మద్ ఎన్ త్రినాథ్ ఎన్ తిరుపతయ్య వేదవ్యాస్ ఎన్నికయ్యారని వారి పేర్కొన్నారు. నూతన న్యాయవాదుల సంఘం కార్యవర్గం ఏప్రిల్ ఒకటిన ప్రమాణ స్వీకారం ఉంటుందని ఎన్ని కల అధికారులు తెలిపారు

# విద్యార్థినిపై ప్రొఫెసర్ అత్యాచారం..

- బాధితురాలి ఫిర్యాదుతో అరెస్ట్



**సిమ్లా, నేటిధాత్రి:**

యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థినిపై ఒక ప్రొఫెసర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఆ ప్రొఫెసర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపర్చి తమ కస్టడీలోకి తీసుకున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రాలో ఈ సంఘటన జరిగింది. సెంట్రల్ యూనివర్శిటీలో చదువుతున్న ఒక విద్యార్థిని రీసెర్చ్ టాపిక్ మార్చుకోవాలని భావించింది. దీని కోసం 44 ఏళ్ల కెమిస్ట్రీ ప్రొఫెసర్ రాజేందర్ కుమార్ అనుమతి కోరింది. అయితే లైంగిక కోరిక తీర్చితే సహకరిస్తానని ఆ ప్రొఫెసర్ చెప్పాడు. ఆమెను హొటల్‌కు తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. కాగా, బాధిత విద్యార్థిని మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో దీని గురించి ఫిర్యాదు చేసింది. దీంతో ప్రొఫెసర్ రాజేందర్ కుమార్‌పై అత్యాచారం సెక్షన్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపర్చగా మార్చి 30 వరకు పోలీస్ కస్టడీకి అనుమతించింది.

# సిసి రోడ్ నిర్మాణ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**రామడుగు, నేటిధాత్రి:**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిర గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన సిసిరోడ్ నిర్మాణ పనులను అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో డిఆర్డిఎ శ్రీదర్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, తాహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంపిఓ రాజశేఖర్ రెడ్డి, పిఆర్ ఎఈ సచిన్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# షీటీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ

**గొల్లపల్లి, నేటిధాత్రి:**

అదర్శ పాఠశాల గొల్లపల్లిలో గురువారం రోజున జిల్లా "షీ టీమ్" ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈవ్ టీజింగ్, చైల్డ్ లేబర్, హ్యూమన్ ట్రాఫికింగ్,డ్రగ్స్,వ్యభిచారం,ఇల్లీగల్ బాడీ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్, అండర్ ఏజ్ డ్రైవింగ్, సోషల్ మీడియా వినియోగం,అపరిచితులతో ప్రవర్తన మొదలైన విషయాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో జాగ్రత్తలు పాటిస్తూ క్రమశిక్షణతోట విజ్ఞానం సంపాదించుకుంటూ ఉన్నత స్థితిలో ఉండాలని విద్యార్థులకు మార్గదర్శనం అందించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్ ఐ. బేగ్ "షీ టీమ్" సభ్యులు, పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ కె.నగేష్ , ఉపాధ్యాయులు సంధ్యారాణి, జి.సంధ్య, రమాదేవి, హరిప్రియ, ఆర్.సంధ్య, అన్నపూర్ణ, అర్చన,రజిత,ప్రియంక మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీనీ కలిసిన పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ



**జగిత్యాల, నేటిధాత్రి:**
నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చెన్నూరు శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రస్తుత ఎండపల్లి ఎంపిటిసి సభ్యులు మహ్మద్ బషీర్, అంబారిపేట ఎంపిటిసి జాడి సుజాత రాజేశం మంతెన నర్సయ్య మంతెన లక్ష్మణ్ పెసర సత్తయ్య భూసారపు అశోక్ తోడేటి భరత్ భూసారపు లక్ష్మణ్ కనుకుంట్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

### ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు గుర్జేపల్లి సుధాకర్ రెడ్డి



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
ఈనెల 30న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులను కార్మికులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఏఐటీయూసీ సీనియర్ మైనింగ్ స్టాఫ్ బ్రాంచ్ నాయకులు గుర్జేపల్లి సుధాకర్ రెడ్డి కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5 ఇంక్లైన్ లో కార్మికులను మైనింగ్ స్టాఫ్ సిబ్బందిని సుధాకర్ రెడ్డి కలిశారు. మైనింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని కార్మికులకు హామీ ఇచ్చారు. అట్లాగే ఈ నెల 31న జరిగే ట్రేడ్స్ మెన్ శిక్షణ తరగతులకు హాజరై శిక్షణ తరగతులు చెప్పే ప్రతి విషయాన్ని అవగతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ పి నారాయణమూర్తి, పి రామన్న, వై ప్రకాష్, కే తిరుపతిరెడ్డి, ఎం శ్రీనివాస్, బి బాబు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

### జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు.




**మరిపెడ, నేటిధాత్రి:**
నేటి యువత స్వయం ఉపాధి మార్గాల పై దృష్టి సారించాలనీ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కాంప్లెక్స్ లో మండలంలోని వీరారం గ్రామానికి చెందిన మామిడాల మునేష్ అనే యువకుడు 'సాగర్ మెన్స్ బ్యూటీ పార్లర్ అండ్ హెయిర్ స్టైల్' షాపును మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబుతో కలిసి నవీన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉపాధి మార్గాలపై దృష్టి సారించాలన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసంఎదురు చూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని కుటుంబానికి ఆసరాగా నిలవాలన్నారు. చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని పలువురికి ఉపాధి కల్పించడంతోపాటు సమాజంలో ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేలోత్ హరినాయక్, బీఆర్ఎస్ నాయక్‌లు అజ్మీరా హరి నాయక్, జర్పుల కాలు నాయక్, బొల్లం నర్సయ్య, దిగజర్ల శ్రీను, ముఖేష్, గంధసిరి కృష్ణ, గుండగాని సుందర్, చంద్రయ్య, మహిపాల్ ,మామిడాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**గణపురం, నేటిధాత్రి :** గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామ మాజీ సర్పంచ్, కర్కపల్లి ఎంపీటీసీ మారగాని సరస్వతి-శ్రీనివాస్ గార్ల కనిష్ఠ పుత్రిక వివాహా మహోత్సవానికి హాజరై, నూతన వధూవరులు హరిత-రాహుల్ గార్లనుమరియు గణపురం వాస్తవ్యులు మార్క రమేష్ -భద్రమ్మ గార్ల ప్రథమ పుత్రుడి వివాహా మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు ప్రేమ్ కిషోర్ గౌడ్- రవళి గార్లను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డి కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి, భూపాలపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొలుసాని లక్ష్మీ నరసింహా రావు, మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి,బైరాగాని కుమారస్వామి,బొట్ల స్వామి, ఆవుల రవి, గాజర్ల చింటు, ఎస్ కె హాఫీజ్, మార్క సాయి, తదితరులు పాల్గొన్నారు

## ఎస్టిపి ప్లాంట్ పనులను పరిశీలించిన కెపీ ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్పల్లి, నేటిధాత్రి:**
గురువారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్ రెయిన్బో విస్తా వద్ద నిర్మిస్తున్న ఎస్టిపి ప్లాంట్ పనులను పరిశీలించా రు.ఈ సందర్భంగా అక్క డ అధికారులతో మాట్లాడుతూ త్వ రిత గతిన పనులు పూర్తి చేయాలని ..అలాగే ఏమైనా స్థలం విషయంలో కానీ ఇతర ఇబ్బందులు ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకు రావాలని దీనికి సంబంధించి మా ట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ ఎస్. టి .పి ప్లాంట్ల వల్ల నియోజకవ ర్గంలోని మురుగునీరు శుద్ధి చేసి మంచి నీరు వదిలే విధంగా ఉపయో గపడతా యని.దీనివల్ల ప్రజల ఆరోగ్యం కు మేలు కలగడమే కాకుండా పర్యా వరణానికి కూడా ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగు డాల బాబురావు అధికారులు తదితరు లు పాల్గొ న్నారు.

### జాతీయ మాల మహానాడు మంచిర్యాల నియోజకవర్గ

## అధ్యక్షులుగా గరీషె రామస్వామి నియామకం





**మంచిర్యాల. నేటిధాత్రి:**
తేదీ 28 03 2024 గురువారం రోజు ఉదయం 11:30 గంటలకు మంచిర్యాల పట్టణంలో అంబేద్కర్ భవనం లో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గజెల్లీ లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి దయాకర్ అన్న మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఈ సమావేశంలో నస్పూర్ మున్సిపాలిటీ నస్పూర్ అంబేద్కర్ కాలనీకి చెందిన గరిషే రామస్వామిని మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించారు వారికి నియామక పత్రాన్ని లిజిల్లా అధ్యక్షులు గజెల్లి లక్ష్మణ్ జై భీమ్ సైనిక్ దళ్ రాష్ట్ర కన్వీనర్ ఆసాధి పురుషోత్తం జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలితపు శంకర్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పలిగిరి కనకరాజు గార్లు నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో విద్యార్థి యువజన ప్రజా పోరాటాలలో జిల్లా స్థాయిలో మరియు అంబేద్కర్ కోల్ బెల్ట్ ఏరియా ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన అనుభవం సంఘం నిర్మాణంలో అంకిత భావంతో అనుభవాలను గుర్తించి జాతీయ మాల మహానాడు నిర్మాణానికి వారి సేవలను తోడ్పాటు అందిస్తారని వారి సేవలు మాలలకు అవసరమని వారిని నియమించినట్లు తెలియజేస్తున్నాము వారి నియామకం పట్ల జిల్లా మాలలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే మంచిర్యాల పట్టణ గోపాలవాడకు చెందిన నీరటి నర్సయ్య ను మంచిర్యాల పట్టణ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఈ సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క శ్రీనివాస్ ఉపాధ్యక్షులు జె నర్సింగ్ %వీ% కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి సొల్లు శ్రీనివాస్ జై భీమ్ సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల నరేష్ వివిధ మండలాల అధ్యక్షులు సురిమిల్ల వెంకటేష్ దాసరి ప్రకాశ్,,%హా% లింగయ్య భోగ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మందు బాబుల జేబులకు చిల్లు

- వైన్స్ షాపుల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ మొగుళ్ళపల్లి. చిట్యాల. చల్లగారిగె. టేకుమట్ల రేగొండ మండలాలలో ఉన్నటువంటి వైన్ షాపులు విచ్చలవిడిగా బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు బెల్టు షాపుల దగ్గర వైన్స్ షాపుల యజమాన్యం అధిక ధరలకు అమ్ముకుంటున్నారు యజమాన్యం విచ్చలవిడిగా వారికి ఇష్టమొచ్చిన రేట్లకు అమ్ముతున్నారు వీరి..దందా మూడు పూలు ఆరు కాయలు కాస్త ఉంది ప్రజల పైన అదనపు భారం పడతా ఉంది గ్రామాలలో బెల్ట్ షాపుల దగ్గరికి వెళితే అధిక ధరలకు అమ్ముకుంటున్నారు ఏ ఊరికి చూసినా ఏడు ఎనిమిది బెల్ట్ షాపుల దందా కొనసాగుతోంది ఎన్నికల కోడ్ నిబంధనలో ఉన్న వీరి.. దందా మాత్రం కొనసాగుతూనే ఉంది ఈ దందాను పట్టించుకున్న నాధుడే లేడు అటు ఎక్సైజ్ అధికారులు ఇటు స్థానిక పోలీసులు ఏ మాత్రం కూడా పట్టించుకోవడం లేదు బెల్ట్ షాపుల దందాను అరికడదాం చెప్పినరాష్ట్ర ప్రభుత్వం అమలుకు మాత్రం నోచుకోవడం లేదు తక్షణమే ఈ దందాను అరికట్టి వైన్స్ షాపుల యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని బెల్ట్ షాపుల దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తా ఉన్నాం నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తా ఉన్నాం

## వైన్ షాపులతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు




**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని వెదిర గ్రామంలో, మండల కేంద్రంలో ప్రధాన రహదారిపైనే వైన్ షాపులు వెలవడంతో అటుగా ప్రయాణం చేసే ప్రయాణికులకు, బాటసారులకు, మహిళలకు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్ళితే రామడుగు ఎక్స్ రోడ్డు వద్ద వెదిర గ్రామంలో ఏర్పాటుచేసిన వైన్ షాపు ప్రధాన రహదారికి ఆనుకొని ఉండటంతో మద్యం కొనుగోలు నిమిత్తం, మద్యం సేవించడంకై విచ్చేసినటువంటి మద్యం ప్రియుల వాహనాలను ప్రధాన రోడ్ల పక్కనే పార్కింగ్ చేయడం అటువైపుగా వెళుతున్నటువంటి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. అలాగే రామడుగు మండల కేంద్రంలోని వైన్ షాప్ ఊరికి దగ్గరలో ఉండడం ప్రతి మంగళవారం వారసంత నిర్వహించడం అటువైపుగా వస్తున్నటువంటి ప్రయాణికులకు, మహిళలకు మద్యం ప్రియులు బహిరంగ మూత్ర విసర్జనలు చేస్తూ కనబడడం చాలా ఇబ్బందికరంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై సంబంధిత అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపడితే బావుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.

## వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివి

### శీతల చలివేంద్రం ప్రారంభించిన జాతీయ మిర్చి బోర్డు డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి




**మంగపేట, నేటిధాత్రి:**
నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు గురువారం ఆయన మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో రైతు భవనంలో వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ ఏర్పాటు చేసిన శీతల చలివేంద్రాన్ని ప్రారంభిం చారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వేసవి తాపం నుండి దాహం తీరేలా శీతల చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసిన వినయ్ కుమార్ రెడ్డి ట్రస్టు ప్రెసిడెంట్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అభినందనీయుడు అని ఆయన సేవలను సాంబశివరెడ్డి కొనియాడారు జిల్లా సరిహద్దు జంట గ్రామాలైన అకినేపల్లి మల్లారం టీ కొత్తగూడెం ప్రజలు ఈ శీతల చలివేంద్రం కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ నాసిరెడ్డి భార్గవ్ రెడ్డి నాగిరెడ్డి అచ్చమ్మ కృష్ణారెడ్డి పాడి దామోదర్ రెడ్డి దాట్ల శ్రీనివాసరాజు కాట్రగడ్డ రవీంద్రనాథ్ స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**భద్రాచలం, నేటిధాత్రి:**
భద్రాచలం సాయిబాబా టెంపుల్ దగ్గర ఓం శ్రీ సాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అరికెల తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కొండశెట్టి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, నర్రా రాము ,జాయింట్ సెక్రటరీ బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, %వీ ణ% నవాబ్,కార్మిక శాఖ అధ్యక్షులు చుక్కా సుధాకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మామిడి పుల్లారావు, యూత్ ఉపాధ్యక్షులు పుల్లగిరి నాగేంద్ర, మహిళా నాయకురాలు కేతినేని లలిత, మానే కమల మరియు ఓం శ్రీ సాయి యూత్ అసోసియేషన్ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు

## సమృద్ధిగా త్రాగునీటి సరఫరా జరిగేలా పటిష్ట కార్యాచరణ

- అత్యవసర సమయాల్లో మిషన్ భగీరథ కు ప్రత్యామ్నయ నీటి వనరులను గుర్తించాలి
- అత్యవసర పనులను వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలి
- వేసవికాలంలో త్రాగునీటి సరఫరాపై మండల, మున్సిపల్, సంభందిత శాఖల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయ



**వేములవాడ, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో వేసవి కాలంలో సమృద్ధిగా త్రాగునీరు అందించే విధంగా పటిష్ట కార్యాచరణ రూపొందించి దాని అమలుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదనపు కలెక్టర్ పి.గౌతమి తో కలిసి వేసవికాలంలో త్రాగునీటి సరఫరా, స్థితిగతులపై మండల స్థాయి, మున్సిపల్ అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ఎండాకాలం దృష్ట్యా త్రాగునీటి సరఫరా పకడ్బందీగా ఉండేలా చూడాలని, చిన్న ఇబ్బంది ఎదురైనా సమస్య తీవ్రత ఎక్కువ చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, పక్కా ప్రణాళికతో మనం చర్యలు తీసుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరా చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేయడంలో ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా నీటి సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, స్థానికంగా ఉన్న నీటి వనరులు, బోరు బావులను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగు నీటి పంపులు, బోరు బావుల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద త్రాగునీటి సరఫరా కోసం చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా కోసం అవసరమైన అత్యవసర పనులను వెంటనే నామినేషన్ పద్ధతిలో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ ఇంట్రా పెండింగ్ పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు.

సిరిసిల్ల,తంగళ్ళపల్లి ,ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి ,గంభీరావుపేట, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ ,చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట , బోయిన పల్లి, ఇల్లంతకుంట మండలాల వారీగా త్రాగునీటి సరఫరా ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యామ్నాయ త్రాగునీటి సరఫరా కార్యాచరణను పూర్తిచేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో ఉన్న ప్రతి వార్డు, మున్సిపల్ వార్డులు, చివరి హ్యాబిటేషన్ వరకు త్రాగునీటి పరిస్థితిపై మండల ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామం, ప్రతి బస్తి, ప్రతి మున్సిపల్ వార్డులో త్రాగునీటి సరఫరా ప్రణాళికలు రూపొందించుకోవాలని, నీటి లీకేజీలను ఎప్పటికప్పుడు నియంత్రించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. త్రాగునీటి సరఫరా హెడ్ డిస్ట్రిబ్యూటర్ ఇంట్రా స్థాయిలో నీటి లెవల్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఏదైనా సమస్య అయితే సకాలంలో స్పందించి వాటిని త్వరగా పరిష్కరించేలా చూడాలని అన్నారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా కోసం స్థానిక సంస్థలు గ్రామ పంచాయతీల వద్ద అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, స్థానిక సంస్థల పరిధిలో చేయు పనుల కోసం ఎన్నికల ప్రవర్తన నియమావళి అడ్డు రాదని కలెక్టర్ తెలిపారు. అందుబాటులో ఉన్న నిధులతో చేపట్టే పనులు త్వరగా గ్రౌండ్ అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. వేసవిలో ప్రణాళికాబద్ధంగా నీటి సరఫరా చేపట్టాలని, నీటి వృధాను అరికట్టాలని, నీటి లీకేజీలను సత్వరమే పరిష్కరిస్తూ చర్యలు తీసుకోవాలని, అవకాశం ఉన్నచోట హ్యాండ్ పంపులు, నీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ఉమా రాణి., జిల్లా పంచాయతీ అధికారి, వీర బుచ్చయ్య, మిషన్ భగీరథ ఈ ఈ లు, జానకి, విజయ్, ఆర్.డబ్ల్యూ ఎస్., పబ్లిక్ హెల్త్ ఈ.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డి.ఈ.ఈలు, డివిజనల్ పంచాయత్ అధికారులు, ఎం.పి. ఓలు, ఏ.ఈ.ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో మతోన్మాద శక్తులను కట్టడి చేయాలి

### ఆవుల అశోక్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు




**కారేపల్లి, నేటిధాత్రి:**
దేశం ప్రశాంతంగా ఉండాలన్న కార్పొరేట్ దోపిడీని అడ్డుకోవాలన్న ప్రజలకు కనీస ప్రజాస్వామ్యమైన దక్కాలంటే ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ బిజెపిలను తిరిగి అధికారంలోకి రాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు గురువారం స్థానిక కారేపల్లి లో జరిగిన మండల స్థాయి ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ దేశమంతా అల్లర్లతో అల్లకల్లంగా మారుతుందని భవిష్యత్ తరాల మెదల్లో విష బీజాలు నాటే పని చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు 400 సీట్లు గెలిపిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని ని సిగ్గుగా ప్రకటిస్తున్న వైనాన్ని దేశ ప్రజలు పరిశీలించాలని ఆయన కోరారు .మన ధర్మాన్ని తీసుకొచ్చి ఫ్యూడల్ పద్ధతులుప్రవేశపెట్టాలని బిజెపి ప్రయత్నిస్తుందని, నల్ల డబ్బు బయటికి తీసుకొస్తానన్న మోడీ తీసుకురాక పోగా అధికారంలోకి వచ్చాక అవినీతిని చట్టబద్ధత కల్పించి ఎలక్ట్రో బాండ్ల రూపంలో వేలకోట్లు కార్పొరేట్ వ్యక్తుల దగ్గర నుంచి దండుకున్నారని ఆయన అన్నారు . ఆకలి సూచికలు దేశం 120 స్థానంలో ఉందని హ్యాపీ ఇండిపెండెన్స్ లో కూడా 125 స్థానంలో దేశం ఉందని ఇంత దరిద్రమైన పాలన అందిస్తున్న మోడీ సిగ్గు పడకు పోగా విశ్వగురు అని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశభక్తి ప్రజాతంత్ర వామపక్ష విప్లవ పార్టీలన్నీ పాసిస్ట్ బిజెపి ను ఓడించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్ మండల నాయకులు ధరావత్ సక్రు పులకాని సత్తిరెడ్డి వడ్డే వెంకటేశ్వర్లు బాలు బిక్కసాని భాస్కర్ రావుల నాగేశ్వరరావు రంగ్యా, చల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్ ఇవే..!

మార్చిలోనే భానుడి ప్రతాపంతో ఎండ తాకిడి మొదలైంది. మధ్యాహ్న సమయంలో బయటకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి. వేసవి తాపం తీర్చుకునేందుకు జనం పండ్ల రసాలు వంటివి తీసుకోవడం సహజం. అయితే మధుమేహులు తమ షుగర్ లెవెల్స్ పెంచని సమ్మర్ డ్రింక్స్‌ను ఎంచుకోవడం మేలు. ఎలాంటి పరిస్థితులోనూ పండ్ల నుంచి తీసిన రసాన్ని మధుమేహులు తీసుకోరాదని బెంగళూర్‌కు చెందిన డైటీషియన్ నిధి నిగం హెచ్చరిస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్‌లో పండులో ఉన్నంత ఫైబర్ ఉండదని దీంతో వెనువెంటనే షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. అయితే ప్రత్యామ్నాయ సమ్మర్ పానీయాలతో మధుమేహులు తమ దాహార్తి తీర్చుకోవచ్చని సూచిస్తున్నారు.
డయాబెటిక్‌తో బాధపడేవారు వారి షుగర్ లెవెల్స్ పెరగకుండానే హైడ్రేట్‌గా ఉండేందుకు ఇంటి నుంచే కొన్ని సహజసిద్ధమైన, ఆరోగ్యకర కూలింగ్ డ్రింక్స్ తయారుచేసుకోవచ్చని డైటీషియన్ కవితా దేవ్‌గన్ చెబుతున్నారు. భోజనానికి ముందు ఈ సమ్మర్ డ్రింక్స్



తీసుకోవాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఇక మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్‌ను పరిశీలిస్తే..

**సబ్జా సీడ్స్‌తో కొబ్బరి నీరు,చియా సీడ్ డ్రింక్,కోకుమ్ షర్బత్,మజ్జిగ, క్రాన్‌బెర్రీ జ్యూస్,వెజిటబుల్స్ జ్యూస్**

## స్ట్రాబెర్రీస్, ద్రాక్ష తినేముందు ఇలా చేయండి..!

స్ట్రాబెర్రీస్, ద్రాక్ష సీజన్ ప్రారంభం కావడంతో వీటిని చాలా మంది ఆస్వాదిస్తుంటారు. అయితే వీటిని తినే ముందు కొన్ని జాగ్రత్తలు పాటించాలని వీటిని సరైన రీతిలో శుభ్రం చేయకుండా తీసుకుంటే గొంతు నొప్పి సహా పలు ఇన్ఫెక్షన్లు వెంటాడతాయని ఆరోగ్య సంరక్షకులు చందర్ అస్రానీ చెబుతున్నారు.
ఈ పండ్లపై మిగిలిఉండే ఎరువులు, రసాయనాలను తొలగించేందుకు ఉప్పు నీటిలో 20 నిమిషాల పాటు నానబెట్టి ఆపై డ్రై క్లాత్‌తో తుడిచిన తర్వాతే వాటిని తీసుకోవాలని సూచిస్తున్నారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే అస్వస్థతకు లోనయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.



## సమతుల ఆహారమే.. మన ఆరోగ్యానికి హామీ

మన ఆరోగ్యానికి సమతుల ఆహారమే హామీ ఇస్తుంది. రోజువారీ భోజనంలో అన్నంతోపాటు ఐదు రకాల రంగురంగుల కూరగాయలను సమపాళ్లలో తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేస్తే తినే పళ్లాన్నే కాకుండా మన జీవితాన్నీ రంగులమయం చేసుకోవచ్చు, ఆరోగ్యంగా బతికేయొచ్చు.



### క్యారట్లు

128 గ్రాములు తీసుకోవాలి. వీటిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. రోజువారీగా అవసరమైన ఎ విటమిన్‌లో 119 శాతం దీన్నుంచి లభిస్తుంది. క్యాన్సర్ నివారణకు వీటిలో ఉండే బీటా కెరోటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ దోహదపడుతుంది.



### పాలకూర

30 గ్రాములు తీసుకోవాలి. రోజువారీ విటమిన్ ఎ అవసరంలో 16 శాతం లభిస్తుంది. అలానే విటమిన్ కె 120 శాతం అందుతుంది. క్యాన్సర్ ముప్పును పాలకూర తగ్గిస్తుంది.



### బ్రకోలిజి

91 గ్రాముల బ్రకోలి నుంచి రోజువారీ విటమిన్ కె 77 శాతం లభిస్తుంది. విటమిన్ సి 90 శాతం అందుతుంది. అదనంగా ఫోలేట్, మాంగనీస్, పొటాషియం కూడా లభిస్తాయి. ఇది కూడా క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. గుండెజబ్బులకు సంబంధించిన ఇన్‌ఫ్లమేటరీ కారకాలను నియంత్రిస్తుంది.



### పచ్చి బటానీలు

160 గ్రాముల బటానీల్లో 9 గ్రాముల ఫైబర్, 9 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఎ, సి, కె విటమిన్లు, రిబోఫ్లెవిన్, థయామిన్, నియాసిన్ లాంటి బి కాంప్లెక్స్ విటమిన్లు, ఫోలేట్ సమృద్ధిగా ఉంటాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, ట్యూమర్ల ముప్పు తగ్గడానికి పచ్చి బటానీలు దోహదపడతాయి.

## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.
అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

## ఈ డీటాక్స్ డ్రింక్స్‌తో అందం, ఆరోగ్యం సొంతం

ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని కోరుకోని వారంటూ ఉండరు. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్‌కు విపరీతమైన ఆదరణ పెరుగుతోంది. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో చిత్తయ్యే రోజుల్లో శరీరంలో పేరుకుపోయే వ్యర్ధాలను బయటకు పంపే ప్రక్రియ డీటాక్స్ డ్రింక్స్‌తో సాధ్యం కావడంతో వీటిని తీసుకునేందుకు పలువురు ఆసక్తి చేపుతున్నారు.
డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరానికి సహకరించేందుకు మనం తీసుకునే ఆహారంలో మార్పులు తప్పనిసరని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరంలోని కీలక అవయవాలు శుభ్రం అవుతాయి. వందల ఏండ్లుగా డీటాక్సింగ్‌ను ఎందరో అనుసరిస్తున్నారని, ఇది ప్రాచీన థెరఫీ అని మ్యాగీ పనెల్ తన బుక్ ది డిటాక్స్ కుక్‌బుక్ అండ్ హెల్త్ ప్లాన్‌లో రాసుకొచ్చారు.
డీటాక్స్ జీర్ణ వ్యవస్థను శుభ్రం చేయడంతో పాటు శరీరం నుంచి వ్యర్ధ పదార్ధాలను విసర్జించడంలో సహకరిస్తుంది. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్ ఆదరణ పొందుతున్నాయి. శరీరం నుంచి వ్యర్ధాలను తొలగించకుంటే అది కడుపుబ్బరం, గ్యాస్, తలనొప్పి, మలబద్ధకం, చర్మ సమస్యల వంటి పలు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రోజూ డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడం, జీవ క్రియల వేగం పెరగడం, జీర్ణశక్తి మెరుగవడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఇక ప్రతిరోజూ మనం ఎలాంటి డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవచ్చంటే..



**దానిమ్మ జ్యూస్,నిమ్మ, మింట్‌తో కొబ్బరి నీళ్లు,డీటాక్స్ పసుపు టీ,తేనె, నిమ్మ, అల్లం టీ ,ఆరెంజ్, క్యారెట్, అల్లం డీటాక్స్ డ్రింక్**
**లెమన్, మింట్ డ్రింక్,కీరా, మింట్ డ్రింక్,పింక్ సాల్ట్, అల్లం డీటాక్స్ వాటర్,జీరా వాటర్**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.
కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.
ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నిషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.
ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాక్‌రెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News


## టెట్ పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలి



కత్తుల భాస్కర్ రెడ్డి

**చేర్యాల, నేటిధాత్రి :**
టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలని కత్తుల భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకంగా 10 రేట్లు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్ష ఫీజును పెంచారని దీంతో నిరుద్యోగులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు పెంచిన ఫీజును వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. గతంలో ఒక్క పేపర్ రాస్తే 200 , రెండు పేపర్లు రాస్తే 300 ఉండేదని ప్రస్తుతానికి 1000 నుంచి 2000 వరకు అంటే పది రెట్లు పెంచడం సరి అయింది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి గతంలో ఉన్న ఫీజునే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## పలువివాహ వేడుకలకు హాజరైన వీర్ల



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి



**వనపర్తి, నేటిధాత్రి:**
స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్సీ ఓటు హక్కును వనపర్తి లో ఆర్డిఓ ఆఫీస్‌లో ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు

# నేటిధాత్రి కథనానికి స్పందన








**చందుర్తి, నేటిధాత్రి:**
నేటిధాత్రిలో ప్రచురించిన నీరు "చెత్తతో నిండిన మోరీలు పట్టించుకోని అధికారులు" అనే కథనానికి ప్రత్యేక అధికారి స్పందించారు. గ్రామపంచాయతీ సిబ్బందికి విషయం తెలియజేసి మోరీలను శుభ్రం చేయించారు, మోరీల చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి మోరీలను శుభ్రం చేశారు, దానికి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఎప్పటికప్పుడు మోరిలను శుభ్రం చేపించాలని ప్రత్యేక అధికారికి విన్నవించుకున్నారు.

## నీతి నిజాయితీకి మారుపేరుకు.. అండగా నిలుస్తున్న స్వర్ణలత భాగ్యరాజ్

▶▶ దశదినకర్మకు 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందచేసిన. స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులు...

**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**
మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో మరణించిన విషయం తెలుసుకొని స్థానిక మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ కుటుంబాన్ని పరామర్శించి తనకు తోచిన సహాయంగా ఇటీవల మరణించిన తలారి సత్తయ్య దశదినకర్మకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామప్రజల ఆశీర్వాదంతో గురువారం చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేసిన స్థానిక మాజీ సర్పంచ్ బుడ్డస్వర్ణలత మెదక్ జిల్లా



కాంగ్రెస్ నాయకులు బుడ్డభాగ్యరాజ్ . ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏఎస్ఐని సన్మానించిన ఎస్సై

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి ఏఎస్ఐగా పదోన్నతి పొంది ఆరు సంవత్సరాలుగా జైపూర్ స్టేషన్ లో తన సేవలనందించి మంచి పేరు తెచ్చుకున్న మహమ్మద్ ఇజాజ్ ని బదిలీపై సిసిసి నస్పూర్ స్టేషన్ కి వెళ్తున్న సందర్భంగా జైపూర్ ఎస్సై శ్రీధర్ సెకండ్ ఎస్ఐ నాగరాజు శాలువాతో ఘనంగా సన్మానించారు. మహమ్మద్ ఇజాజ్ సివిల్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న క్రైమ్ సంబంధించిన కేసులను చాలా చాకచక్యంగా తన టీం తో కలిసి చేదించేవారు.




అందరితో చాలా స్నేహభావంతో ఉండేవారు.

## డీఎస్సీ 2008 వలె 1998 డీఎస్సీ క్వాలిఫై టీచర్లకు ఉద్యోగాలు ఇవ్వాలి

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
డీఎస్సీ 2008 అభ్యర్థులకు న్యాయం చేసినట్లుగానే డీఎస్సీ 1998 అభ్యర్థులకు కూడా వెంటనే ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని డీఎస్సీ 1998 బ్యాచ్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పల శ్రీనివాస్, నాయకులు రావుల రాజేశం చెవ్వ సంపత్, ఎడ్ల సమ్మయ్య, పడేదల తిరుపతి రావు, టి. కృష్ణమోహన్ లు కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 22 సంవత్సరాల డీఎస్సీ 1998 అభ్యర్థులు అప్పటి ముఖ్యమంత్రుల చుట్టూ..విద్యాశాఖ మంత్రుల చుట్టూ తిరుగుతున్నామని, 2008 డీఎస్సీ వారికి ఇచ్చినట్టుగానే తెలంగాణ రాష్ట్రంలోని 1998 డీఎస్సీ క్వాలిఫై అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చి కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు. గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులందరూ మాకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పారని, ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అందరి సమస్యలు వింటూ..అందరిని ఆదుకుంటున్నారని, అలాగే మమ్ములను కూడా ఆదుకోవాలని 1998 డీఎస్సీ క్వాలిఫై అభ్యర్థులు మొర పెట్టుకుంటున్నామని, మేము నిర్జీవులుగా మారి కాలం వెళ్ళదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే అక్కడ 1998 డీఎస్సీ క్వాలిఫై



అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం జరిగిన కేబినెట్ పెద్దలు సమావేశంలో 2008 డీఎస్సీ క్వాలిఫై అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన చేశారు. వీరి లాగానే మాకు కూడా ఉద్యోగాలు ఇచ్చి మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. కష్టపడి ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయ ఉద్యోగ పరీక్ష రాసి క్వాలిఫై అయిన అభ్యర్థులకు అప్పటి ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయం వల్ల ఉద్యోగాలు రాక ఎంతోమంది ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఈ విషయంపై హై కోర్టు, సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని 1998 డీఎస్సీ క్వాలిఫై అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వండని తీర్పులు చెప్పినా గత ముఖ్యమంత్రులు పెడ చెవిన పెట్టి మా జీవితాలు నాశనం కావడానికి గత ముఖ్యమంత్రులే కారకులని బాధితులు తెలిపారు.

ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవత్వమున్న నాయకుడని మాకు కూడా న్యాయం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1998 డీఎస్సీ క్వాలిఫై అభ్యర్థులు దాదాపు 200 మంది కంటే ఎక్కువ లేరు..కాబట్టి ప్రభుత్వం ఆలోచించాలన్నారు.

## చర్లపల్లి డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే బండారి



**కాప్రా, నేటిధాత్రి:**
చర్లపల్లి డివిజన్లలో కాలనీలోని సమస్యలపై విస్తృత పర్యటన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి చర్లపల్లి డివిజన్ చక్రిపురం ,టీచర్స్ కాలనీ ,సీతారాం కాలనీ,మారుతి కాలనీ ,గాంధీ నగర్ , సోనియా గాంధీ నగర్ ఫేస్ 2 కాలనీ లలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,కాలనీ వాసులు ,ప్రెసిడెంట్లతో కలిసి పర్యటించారు. స్థానిక సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు.హౌకాలనీలో కొన్ని చోట్ల డ్రైనేజీలు సమస్య , ప్రధానంగా మంచినీటి పైప్ లైన్ సమస్యలను గుర్తించి ,అలాగే సీసీ రోడ్ ఎర్పాటు చేయలని కాలనీ వాసులు కొరగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కా ర మార్గాన్ని చూపుతామని నియోజకవర్గ పరిధిలోని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారమందిస్తామని సంబందిత అధికా రులతో మాట్లాడి ఈ సమస్యలను తప్పక నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు దప్పు గిరిబాబు,చక్రిపురం కాలనీ ప్రెసిడెంట్ రాఘవ రెడ్డి , బుచ్చిరెడ్డి ,టీచర్స్ కాలనీ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, సీతారామ్ కాలనీ ప్రెసిడెంట్ ఆశోక్ ముదిరాజ్, గాంధీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీశైలం,మారుతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**ఉప్పల్, నేటిధాత్రి :**
ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్స్ , జిహెచ్ఎంసి గ్రౌండ్స్‌లో మార్నింగ్ వాకర్స్ తో కలిసి నడిచిన ఈటల రాజేందర్. వాటితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఒక్క సారి ఓడిపోగానే బిఆర్ఎస్ పరిస్థితి పూర్తిగా దిగజారింది. ఎంపీగా కనిపిస్తే కేంద్రం దగ్గర నిధులు తీసుకొస్తాను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం కొట్లాడుతాను. నిండు మనసుతో ఆశీర్వదించండి. ఈటల రాజేందర్, మల్కాజ్గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి. ఈటల రాజేందర్ మాట్లాడుతూ..మీరందరూ విజ్ఞులు రాజకీయాల మీద సంపూర్ణ అవగాహన ఉన్నవారు. ఒక్కసారి మిమ్మల్ని కలిసి ఓటు వేయమని అడుగుదామని వచ్చాను. తెలంగాణ రాష్ట్రానికి మేమే ఛాంపియన్స్ అని చెప్పుకున్న టిఆర్ఎస్ ఒకసారి ఓడిపోగానే వారి పరిస్థితి ఎలా ఉందో చూడండి. పరస్పర అవసరాల సంబంధాలు తప్ప ప్రేమపూర్వక సంబంధాలు లేవని కేసీఆర్ కి అనేక సార్లు చెప్పాను. ప్రజలకు కనెక్టివిటీ పోయింది ముఖ్యంగా తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన పార్టీ టిఆర్ఎస్ పేరు మార్చి బిఆర్ఎస్ చేశాక తెలంగాణ ప్రజలకు మీకు సంబంధం తెగిపోయింది. వారికి ఓటు వేస్తే ఇక్కడ అధికారం లేదు అక్కడ వచ్చేది లేదు అందుకే వారికి ఓటు వేయడం ఇర్రలవెంట్. కెసిఆర్ ఓడిపోవాలని లక్ష్యంగా ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేశారు. ఆరు గ్యారెంటీల పేరిట 66 హామీలు 400 సమస్యలను ప్రస్తావించారు. రాసిన వారికి చెప్పిన.. వారికి గుర్తు లేకపోవచ్చు కానీ వాటిని గుర్తు చేసి అడుగుతాము. వచ్చేది లేదు, ఇచ్చేది లేదు అనే



భావనతో కాంగ్రెస్ ఎన్ని హామీలు ఇచ్చినట్లు ఉంది.? గవర్నమెంట్ కు వస్తాము అనుకుంటే ఇలాంటి హామీలు ఇచ్చేవారు కాదు. మొదటి శాసనసభ సమావేశాల్లోనే రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ మాకు చిప్పచేతకు ఇచ్చారు జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని చెప్పారు. కానీ ఇప్పుడు పార్లమెంట్లో 17 సీట్లు గెలిపించి ఇవ్వండి కేంద్రం దగ్గర కొట్లాడుతాం డబ్బులు తీసుకొస్తాము సమస్యలు పరిష్కరిస్తామని అంటున్నారు. మంత్రిగా పనిచేయకుండా నేరుగా ముఖ్యమంత్రి అయ్యారు.. కానీ నేను మంత్రిగా పనిచేసిన కేంద్రం నుంచి డబ్బులు ఎలా వస్తాయో నాకు తెలుసు. వేరు వెళ్లి అడగగానే ఇవ్వటానికి ఉండదు. ఆరునెలల తర్వాత ఆరు గ్యారెంటీలపై ఒత్తిడి పెంచుతాము. అందులో నేను ముందు ఉంటాను. ఉగ్రవాదుల పట్ల సింహ స్వప్నంగా మారి వారి భరతం పడుతున్న నాయకుడు నరేంద్ర మోడీ. బిజెపి పదేళ్ల పాలనలో ఎక్కడ బాంబు పేలుళ్లు లేవు తెగిపడ్డ శరీరాలు లేవు. సెల్ ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు ఒకప్పుడు మెడిన్ చైనా, జపాన్ కానీ ఇప్పుడు అంతా మేడిన్ ఇండియా చేసిన వారు ప్రధాని నరేంద్ర మోడీ. రష్యా అధ్యక్షుడు ఉక్రెయిన్ అధ్యక్షుడు యుద్ధం ఆపడానికి నరేంద్ర మోడీ రావాలని కోరుతున్నారంటేనే మన దేశ విలువ ఏ స్థాయికి పెరిగిందో అర్థం చేసుకోండి. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను సమ్మున్నోత్తంగా నిలబెట్టిగలిగే సత్తా ఒక భారతీయ జనతా పార్టీకి.. ప్రధాని నరేంద్ర మోడీకి మాత్రమే ఉంది. మోదీ కి సరితూగే నాయకులు ఎవరూ లేరని తేలిపోయింది. ఇక్కడ లేచినవాడు లేవని వాడు మోడీ గారి గురించి విమర్శిస్తున్నారు. చరిత్ర అందరికీ సమాధానం చెబుతుంది. దానికి ఓపిక కావాలి. మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థిగా మోడీ,అమిత్ షా, నడ్డా గారి ఆశీర్వాదంతో వచ్చాను. 370 సీట్లు గెలవాలని బిజెపి సంకల్పంతో ఉంది.. 400 సీట్లకు పైగా గెలవాలని ఎన్డీఏ కూటమి సంకల్పంతో ఉంది అందులో మల్కాజ్గిరి ఒకటి ఉండాలని కోరటానికి మీ అందరి దగ్గరికి వచ్చాను. మీ కాలనీలలో ఆఫీసులలో ఎవరికి వారు నాకు ఓటేయమని చెప్పి నిండు మనసుతో ఆశీర్వదించండి. కొట్లాడే సమయంలో ఎలా ఉన్నాను అధికారం వచ్చిన తర్వాత మంత్రిగా ఎలా ఉన్నానో మీకు తెలుసు. కేంద్ర ప్రభుత్వం దగ్గర ఏమేమి తీసుకురావాలో ఎలా తీసుకురావాలో అవగాహన ఉన్నవాన్ని. ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న వారి భరతం పట్టే బాధ్యత కూడా నా మీద ఉంది అని ఈటల రాజేందర్ అన్నారు.

## శ్రీ భక్త ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్టనలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**చందుర్తి, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం, మల్యాల గ్రామంలోని వేలనాటి శ్రీ భక్త ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట గురువారం రోజున అంగరంగ వైభవంగా కన్నుల పండగగా నిర్వహించారు రెండు మూడు రోజులపాటు పూజలు అందుకున్న శ్రీ ఆంజనేయ స్వామి గురువారం రోజున విగ్రహ ప్రాణ ప్రతిష్ట కన్నుల పండగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాలుగొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు అర్చకులు స్వామి వారి ప్రసాదం. అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మల్యాల గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో



సుఖశాంతులతో ఉండాలని ఆంజనేయ స్వామి వారిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు హనుమాన్ దేవాలయ కమిటీ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## బాచారం గ్రామంలో పెళ్లి ఇంట విషాదం

**మెదక్ జిల్లా, నేటిధాత్రి:**
మెదక్ జిల్లాలోని పాపన్న పేట మండలం బాచారం గ్రామానికి చెందిన సుంద పోచయ్య-శ్యామమ్మ కుమారుడు రాములుకు, సంగారెడ్డి జిల్లా అందోల్‌కు చెందిన పూజారి యాదయ్య కుమార్తెతో గురువారం పెళ్లి జరగాల్సి ఉంది. ఈ క్రమంలోనే బుధవారం సాయంత్రం బంధువులంతా వచ్చేశారు. ఇంట్లో పెళ్లి సందడి నెలకొనగా.. వారి ఆచారం ప్రకారం పతానం కార్యక్రమం జరిపేందుకు అంతా సిద్ధమయ్యారు. పెళ్లి కొడుకును వధువు ఇంటికి తీసుకువచ్చేందుకు సుమారు 30 మంది పెళ్ళికొడుకు తరఫు బంధువులు ట్రాక్టర్‌లో పెళ్లి కూతురు గ్రామానికి బయలుదేరారు.కాగా మార్గమధ్యలో సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం మన్‌సాన్‌పల్లి శివారులోని మూలమలుపు వద్ద ప్రమాదం చోటు చేసు కుంది. అతి వేగంతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ట్రాలీ బోల్తా కొట్టడంతో బాచారం గ్రామానికి చెందిన రావుగారి



బూదమ్మ, జెట్టిగారి సంగ మ్మ,స్పాట్ లోనే చనిపోగా, ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న రావుగారి ఆగమ్మ చనిపోయారు. చిన్నారుల తో సహా మరో 25 మంది గాయపడ్డారు. ఒకరిద్దరి పరిస్థితి విష మంగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. రెండేళ్ల చిన్నారితో సహా పలువురు చిన్నారులూ గాయపడటంతో ఆ ప్రాంతం అంతా రోదనలతో నిండిపోయింది. పెండ్లి కుమారుని అమ్మమ్మ, చిన్నమ్మకు కూడా తీవ్ర గాయాలు అయ్యాయి. బంధువులు ప్రమాదంలో చనిపోవడంతో నేడు జరగాల్సిన పెళ్లి ఆగిపో యింది. మరో వైపు పెళ్లి ఆగిందన్న మనస్తాపంతో వరుడి తాత పెంటయ్య ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుము కున్నాయి.

# మల్కాజిగిరి గడ్డ.. కాంగ్రెస్ అడ్డా ..!

▶▶ కాంగ్రెస్ గెలుపును ఎవరు అడ్డుకోలేరు

▶▶ నాడు రేవంత్ రెడ్డికి ఇచ్చిన మెజారిటీని నేడు సునీత మహేందర్ రెడ్డికిఇవ్వాలి

▶▶ కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల

**ఉప్పల్, నేటిధాత్రి:**
మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా తెలిపారు. గత లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా రేవంత్ రెడ్డికి భారీ మెజార్టీని ఇచ్చి ఘనత ఇక్కడి ఓటర్లకు ఉందన్నారు. గతంలో రేవంత్ రెడ్డి వలె ఇప్పుడు సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలని తుమ్మల పిలుపునిచ్చారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. ప్రతి నాయకుడు కార్యకర్త ఎన్నికల వరకు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా



పనిచేయాలని సూచించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేడ్చెల్ జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ,ఉప్పల్ ,చెర్లపల్లి,కాప్రా కార్పొరేటర్లు మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి ,స్వర్ణరాజ్ శివమణి ,టీపీసీసీ ప్రతినిది తౌఫిక్ ,ఆగి రెడ్డి ,మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి ,సింగి రెడ్డి ధన్ పాల్ రెడ్డి ,అంజి రెడ్డి , కృష్ణా రెడ్డి ,సీత రామ్ రెడ్డి , రామ్ రెడ్డి ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి ,ఉప్పల్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ,లింగంపల్లి రామకృష్ణ ,సుర్వి మురళి గౌడ్ , తవిడబోఈన గిరిబాబు , పత్తి కుమార్ ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,ఉమేష్ గౌడ్ ,బజారు జగన్ నాథ్ గారు,తెల్కల మోహన్ రెడ్డి, అమరేశ్వరి , వెంకటేశ్వర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,బాకారం లక్ష్మణ్ ,శ్రీకాంత్ గౌడ్ ,విజయ్ ,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ,నాగశేషు ,లూకాస్ ,గరిక సుధాకర్ ,అంజయ్య ,ఆగం రెడ్డి ,తుమ్మల దేవి రెడ్డి ,ఈగ ఆంజనేయులు ,పాశికంటి నాగరాజ్ ,శ్రీనివాస్ యాదవ్ ,మాజీ కౌన్సిలర్ రాజేందర్ ,బల్ రెడ్డి ,ప్రభు ,రాజేష్ ముదిరాజ్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,పెద్ది సీను ,పోచయ్య ,పేట మురళి ముదిరాజ్ ,బిల్లకంటి యాదయ్య ,బాలయ్య బాబు ,గోపాల్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో ఇటీవల మరణించిన జంగ బుజ్జమ్మ కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవెని తిరుపతి ముదిరాజ్ ఆధ్వర్యంలో బుజ్జమ్మ కుటుంబానికి ఇరవైఐదు కేజీల బియ్యం, వంటనూనెను అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం చిన్న ముదిరాజ్, పొన్నం సత్తయ్య, కాంపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో మాజీ ఎంపీ రావుల



**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి జిల్లా కేంద్రంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నందిమల్ల రామస్వామి కుమారుడి వివాహ వేడుకలలో మా జీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు అయిన వధూవరులను ఆశీర్వదించారు రావుల వెంట మున్సిపల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి నందిమల్ల శారద మీడియా సెల్ ఇంచార్జ్ నందిమల్ల అశోక్ రాజశేఖర్ నందిమల్ల రమేష్ వాహీద్ యుగంధర్ రెడ్డి ఉన్నారు.

## పలు వివాహాలకు హజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**ముత్తారం, నేటిధాత్రి:**
ముత్తారం మండల కేంద్రంలో. శ్రీ వెంకటలక్ష్మి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో. ఉష్మమల్ల మమత-శ్రీనివాస్ కూతురు. అనూష-మధు మరియు అడవి శ్రీరాంపూర్ లో సల్వాల రజిత- రవీందర్ కూతురు సుస్మిత- ప్రశాంత్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# బాల్టిమోర్ వంతెన కూలిన ప్రాంతంలో రెండు మృతదేహాలు లభ్యం

**బాల్టిమోర్, నేటిధాత్రి:**
అమెరికాలోని బాల్టిమోర్‌లోని పటాప్‌స్కో నదిలో ఓ సరుకు రవాణా నౌక ఢీకొట్టడంతో ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన కుప్పకూలింది. రెండు రోజుల క్రితం జరిగిన ఈ ఘటనలో వంతెన పైనుంచి ప్రయాణిస్తున్న పలు వాహనాలు నదిలో పడిపోయాయి. దీంతో సుమారు 20 మంది నీటమునిగారు. గల్లంతైన వారికోసం ఆ ప్రాంతంలో గజఈతగాళ్లు గాలింపు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో 7.6 మీటర్ల (25 ఫీట్లు) లోతులో మునిగిపోయిన ఓ ట్రక్కు నుంచి రెండు మృతదేహాలను వెలికితీశారు. మరో నలుగురి కోసం గాలిస్తున్నామని యూఎస్ కోస్ట్‌గార్డ్ అధికారులు వెల్లడించారు. మృతులు 35 ఏండ్లు, 26 ఏండ్ల వయస్సు కలిగి ఉన్నారని చెప్పారు. బాధితులంతా మెక్సికో, గ్వాటేమాల, హోండురస్, ఎల్‌సాల్విడార్‌కు చెంచినవారని తెలిపారు. బాల్టిమోర్‌లోని పటాప్‌స్కో నదిలో మంగళవారం తెల్లవారు జామున ఓ సరుకు రవాణా నౌక ఢీకొట్టడంతో ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన పేకమేడలా కూలిపోయిన విషయం తెలిసిందే. వంతెన పిల్లర్‌ను నౌక ఢీకొట్టడంతో వంతెన కూలిపోతున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి.వంతెనను ఢీకొట్టింది సింగపూర్‌కు చెందిన సినెర్జీ మెరైన్ గ్రూప్‌నకు చెందిన 'డాలీ' అనే నౌకగా గుర్తించారు. ఇది బాల్టిమోర్ నుంచి శ్రీలంకలోని కొలంబోకు వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. నౌకలో ఇద్దరు పైలెట్లు సహా 22 మంది సిబ్బంది ఉండగా అందరూ భారతీయులేనని సినెర్జీ మెరైన్ సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతం వారంతా సురక్షితంగా ఉన్నారు.

## నోబెల్ అవార్డు గ్రహీత డానియెల్ కాహ్నేమాన్ కన్నుమూత

**డేస్క్, నేటిధాత్రి:**
ప్రముఖ కాగ్నిటివ్ సైకాలజిస్ట్, నోబెల్ అవార్డు గ్రహీత డానియెల్ కాహ్నేమాన్ (90) కన్నుమూశారు. మనుషులు నిర్ణయాలు తీసుకునే విధానంపై లోతైన పరిశోధనలు చేసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. కాహ్నేమాన్ మృతిపై ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజిమెన్ నెతాన్యాహు విచారం వ్యక్తం చేశారు. ఓ అత్యున్నత మేధావిని కోల్పోయామని, ఆయన పరిశోధన చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మనుషులు వాస్తవాలను ఎలా గ్రహిస్తారు? అనే విషయంలో ఆయన చేసిన పరిశోధన విప్లవాత్మకమైన మార్పులకు కారణమైందని పేర్కొన్నారు. ఆయన తదనంతరం పరిశోధన మానవాళికి ఎంతో ఉపయోగపడుతాయని.. భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. అయితే, అనిశ్చిత పరిస్థితుల్లో మనుషులు నిర్ణయాలు తీసుకునే తీరును ఆర్థిక శాస్త్రంతో అనుసంధానం చేస్తూ ఆయన పరిశోధన చేపట్టారు. ఈ పరిశో



ధనకు గాను 2002లో నోబెల్ పురస్కారం దక్కింది. మనుషుల నిర్ణయాలు తార్కికంగా ఉంటాయని ఎకనమిక్ థియరీ భావిస్తే.. అనిశ్చిత పరిస్థితుల్లో భిన్నంగా ప్రవర్తిస్తారని తన పరిశోధనతో రుజువు చేశారు. కాహ్నేమాన్ పలు యూనివర్శిటీల్లో అధ్యాపక, పరిశోధన బాధ్యతలు నిర్వర్తించారు.

## తాజ్ మహల్‌ను శివాలయంగా ప్రకటించండి
## యూపీ కోర్టులో కొత్త పిటిషన్



**డేస్క్, నేటిధాత్రి:**
ప్రేమకు ప్రతిరూపమైన పాలరాతి కట్టడం తాజ్‌మహల్ పై మరోసారి వివాదం నెలకొంది. తాజ్ మహల్‌ను తేజో మహాలయగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉత్తరప్రదేశ్ కోర్టులో కొత్త పిటిషన్ దాఖలైంది. తాజ్ మహల్‌ను తేజో మహాలయ (శివాలయం)గా ప్రకటించాలని కోరుతూ ఆగ్రా కోర్టు లో బుధవారం పిటిషన్ దాఖలైంది. యోగేశ్వర్ శ్రీకృష్ణ జన్మస్థాన్ సేవా సంఘ్ ట్రస్ట్, క్షత్రియ శక్తిపీఠ్ వికాస్ ట్రస్ట్ అధ్యక్షుడిగా ఉన్న న్యాయవాది అజయ్ ప్రతాప్ సింగ్ ఈ దావా వేశారు. ప్రస్తుతం తాజ్ మహల్‌లో నిర్వహిస్తున్న అన్ని ఇస్లామిక్ కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని ఆయన తన పిటిషన్ ద్వారా కోర్టును కోరారు. తాజ్‌మహల్‌గా గుర్తించబడక ముందే ఈ నిర్మాణానికి చరిత్ర ఉందని పేర్కొంటూ పిటిషనర్ వివిధ చారిత్రక పుస్తకాలను ఉదహరించారు. ఈ పిటిషన్‌పై ఏప్రిల్ 9న విచారణ జరగనుంది. ఇదిలాఉంటే.. తాజ్ మహల్‌ను శివాలయంగా ప్రకటించాలని కోరుతూ ఇప్పటికే పలుమార్లు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిలో కొన్ని పిటిషన్లు కొట్టివేయగా, మరికొన్ని పెండింగ్‌లో ఉన్నాయి.

## 15 నిమిషాలు నింగిలో ఎగిరిన ఎల్‌సీఏ మార్క్ 1ఏ ఫైటర్ విమానం

**బెంగుళూరు, నేటిధాత్రి:**
మేడిన్ ఇండియాలో భాగంగా నిర్మించిన లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ మార్క్ 1ఏ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇవాళ తొలిసారి గగనవీధుల్లో ఎగిరింది. మార్క్ 1ఏ ఫైటర్ విమానం పరీక్ష బెంగుళూరులో విజయవంతంగా ముగిసినట్లు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రకటించింది. తన తొలి ఫ్లయిట్‌లో ఆ విమానం సుమారు 15 నిమిషాల పాటు గగనవీధిలో విహరించినట్లు హిందుస్తాన్ ఏరోనాటిక్స్ అధికారులు చెప్పారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మార్క్ 1ఏ ఫైటర్ విమానం భారతీయ చరిత్రలో కొత్త మైలురాయిని లిఖించింది. ఆ విమానం



1.15 నిమిషాలకు టేకాఫ్ తీసుకున్నది. 1.33 నిమిషాలకు అది ల్యాండ్ అయ్యింది. చీఫ్ టెస్ట్ పైలెట్ కేకే వేణుగోపాల్ ఆ ఫైటర్ విమానాన్ని నడిపారు.

## ఉత్తరాఖండ్‌కు చెందిన డేరా చీఫ్ కాల్పుల్లో మృతి

**డెహ్రాడూన్, నేటిధాత్రి:**
ఉత్తరాఖండ్‌కు చెందిన డేరా చీఫ్‌పై గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపారు. దీంతో ఆయన మరణించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు హంతకులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలోని రుద్రపూర్-తనక్‌పూర్ మార్గంలో నానక్‌మట్టా సాహిబ్ గురుద్వారా ఉన్నది. సిక్కుల పుణ్యక్షేత్రానికి బాబా టార్సెమ్ సింగ్ డేరా చీఫ్‌గా ఉన్నారు. కాగా, గురువారం ఉదయం 6.30 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై అక్కడకు వచ్చారు. కుర్చీలో కూర్చొని ఉన్న డేరా చీఫ్ బాబా టార్సెమ్ సింగ్‌పై గన్‌తో కాల్పులు జరిపి పారిపోయారు. తీవ్ర బుల్లెట్ గాయాలతో ఆయన కిందపడిపోయారు. గమనించిన అనుచరులు బాబా టార్సెమ్ సింగ్‌ను వెంటనే ఖతిమాలోని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన



చనిపోయారు. మరోవైపు ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఆ గురుద్వారా వద్ద అదనపు పోలీస్ బలగాలను మోహరించారు. శాంతి వహించాలని సిక్కు ప్రజలకు పిలుపునిచ్చారు. హంతకులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కాగా, ఆ ప్రాంగణంలోని సీసీటీవీలో రికార్డైన కాల్పుల వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ఆహారం వృథా

♦ 78.3 కోట్ల మంది ఆకలి కేకలు



**నైరోబి, నేటిధాత్రి:**
ప్రపంచవ్యాప్తంగా 78.3 కోట్ల మంది ఆకలి కోరల్లో చిక్కుకోగా, మరోవైపు ఆహారంలో 19 శాతం (2022లో) వృథా అయ్యిందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక పేర్కొన్నది. 2024 ఏడాది 'ఫుడ్ వేస్ట్ ఇండెక్స్' నివేదికను ఐరాస బుధవారం విడుదల చేసింది. 2030 నాటికి ఆహార వ్యర్థాలను సగానికి తగ్గించే లక్ష్యంతో ఆయాల దేశాల పురోగతిని ఐరాస ట్రాక్ చేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా ఆహార వృథాపై పరిశోధకుల విశ్లేషణలు, అంచనాలు ఈ విధంగా ఉన్నాయి.

## అమెరికా ఆవు పాలల్లో బర్డ్ ఫ్లూ

**న్యూయార్క్, నేటిధాత్రి:**
అమెరికాలోని టెక్సాస్, కాన్సాస్ సహా వివిధ రాష్ట్రాల్లోని డైరీ ఫామ్ ఆవుల్లో, వాటి పాలల్లో బర్డ్ ఫ్లూ వైరస్ ఉందన్న విషయం బయటపడింది. దీంతో వైరస్ జంతువుల నుంచి మనుషులకు సోకే ప్రమాదముందని, ప్రజలకు అత్యంత చేరువగా వైరస్ వచ్చిందని సర్వత్రా భయాందోళనలు నెలకొన్నాయి. టెక్సాస్, కాన్సాస్ రాష్ట్రాల్లో వేలాది ఆవుల్లో హెచ్5ఎన్1 టైప్-ఏ పాజిటివ్ వచ్చిందని, జంతువుల్లో వైరస్ ఈ స్థాయిలో వ్యాప్తి చెందటం ఇదే తొలిసారి అని అక్కడి వైద్య వర్గాలు చెబుతున్నాయి. బద్ధకం, ఆకలి లేకపోవటం వంటి లక్షణాలు ఆవుల్లో కనపడటంతో



వైరస్‌బారిన పడిన సంగతి గుర్తిస్తున్నామని, దీంతో పాల ఉత్పత్తిని తగ్గించామని రైతులు చెబుతున్నారు.

## న్యూజెర్సీ వ్యక్తికి 9,417 కోట్ల జాక్‌పాట్
## 30 వాయిదాల్లో చెల్లిస్తారట!

**న్యూజెర్సీ, నేటిధాత్రి:**
న్యూజెర్సీకి చెందిన ఓ వ్యక్తిని లాటరీలోఅదృష్ట దేవత వరించింది. దాదాపు 30 డ్రాయింగ్స్ నుంచి భారీ బహుమతి ఎవరికీ దక్కలేదు. చివరికి మంగళవారం రాత్రి జరిగిన డ్రాయింగ్‌లో విజేతకు రూ.9,417.60 కోట్ల జాక్‌పాట్ తగిలింది. ఈ మెగా మిలియన్స్ జాక్‌పాట్ లాటరీలో గత ఏడాది డిసెంబరు 8 తర్వాత ఆరు నంబర్లు మ్యాచ్ అవడం ఇదే తొలిసారి. ఈ టికెట్ జెర్సీ షోర్‌లోని ఓ షాపులో అమ్ముడైనట్లు లాటరీ నిర్వాహకులు తెలిపారు. అమెరికన్ లాటరీ చరిత్రలో ఈ బహుమానం ఎనిమిదో అతి పెద్దది కావడం విశేషం.



విజేతకు ఈ సొమ్ములో కొంత భాగం ముందుగా చెల్లించి, ఆ తర్వాత 29 వార్షిక వాయిదాల్లో మిగిలిన భాగాన్ని చెల్లిస్తారు.

## పెరుగుతున్న మనిషి మెదడు సైజు

▶▶ అమెరికా పరిశోధకుల వెల్లడి



**న్యూయార్క్, నేటిధాత్రి:**
మనిషి మెదడు పరిమాణం పెరుగుతున్నదని అమెరికాకు చెందిన పరిశోధకులు చేసిన ఓ అధ్యయనంలో వెల్లడైంది. కాలిఫోర్నియా యూనివర్సిటీలోని డెవిస్ హెల్త్‌కు చెందిన పరిశోధకులు మానవ మెదడుపై చేసిన అధ్యయనం వివరాలు జామా న్యూరాలజీ అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ అధ్యయనం ప్రకారం.. 1930లలో పుట్టిన వారితో పోలిస్తే 1970లలో పుట్టిన వారి మెదడు సైజు 6.6 శాతం ఎక్కువ ఉన్నట్టు తేలింది. 1999 నుంచి 2019 మధ్యకాలంలో 3,226 మంది మెదడును ఎంఆర్ఐ తీసి అధ్యయనం చేయగా.. 1930లలో జన్మించిన వారి మెదడు సగటున 1,234 మిల్లీలీటర్లు ఉండగా, 1970లలో పుట్టిన వారి మెదడు 1,321 మిల్లీలీటర్లు ఉన్నట్టు గుర్తించారు. మెదడు నిర్మాణంలో భాగమైన వైట్ మ్యాటర్, గ్రే మ్యాటర్, హిప్పోక్యాంపస్ సైజు కూడా పెరిగినట్టు తేల్చారు. కాగా, ఇలా మెదడు సైజు పెరగడం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయని పరిశోధకులు చెప్తున్నారు. ముఖ్యంగా వయసు పెరిగే వారిలో మతిమరుపు, చిత్తవైకల్యం ముప్పు తగ్గుతుందని తెలిపారు. ఇదే సమయంలో మెదడు సైజు పెరగడం వల్ల మెదడు బాగా అభివృద్ధి చెందుతుందని, మానసిక ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు.

## 70 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులపై వేటు..!

**అర్జెంటీనా, నేటిధాత్రి:**
అర్జెంటీనా అధ్యక్షుడు జావియెర్ మిలీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాబోయే రోజుల్లో వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులను తొలగించాలని యోచిస్తున్నారు. ఈ మేరకు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఆ నివేదిక ప్రకారం.. మరి కొద్ది నెలల్లో 70 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను తొలగించాలని జావియెర్ యోచిస్తున్నారు. ఆర్థికంగా ఉన్న సమస్యల్ని పరిష్కరించుకునేందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు బ్లూమ్‌బర్గ్ నివేదిక తెలిపింది. ఆ దేశంలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల ఒప్పందం త్వరలోనే ముగియనుంది. గతేడాదే వీరి కాంట్రాక్ట్ ముగిసినప్పటికీ ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించింది. అయితే, వీరి కాంట్రాక్ట్‌ను రెన్యువల్ చేసే ఆలోచన తమకు లేదని అధ్యక్షుడు గతేడాది డిసెంబర్‌లోనే ప్రకటించిన విషయం తెలిసిందే. అర్జెంటీనాలో మొత్తం 35 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు.



అందులో తొలగించే ఉద్యోగుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ వేల మందిని ఒకేసారి తీసేయాలని నిర్ణయించడమే ఆ దేశంలో ఇప్పుడు సంచలనమవుతోంది. అధ్యక్షుడి నిర్ణయంపై కార్మిక సంఘాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తోంది. ఇప్పటికే కొన్ని సంఘాలు ఆందోళనలు చేపడుతున్నాయి.

## సెకనుకు 301 టెరాబైట్ల వేగం!

▶▶ ఇంటర్నెట్ వేగంలో యూకే పరిశోధకుల రికార్డు

**లండన్, నేధాత్రి:**
ఇంటర్నెట్ స్పీడ్‌లో యూకేకు చెందిన పరిశోధకులు కొత్త రికార్డును సృష్టించారు. బర్మింగ్‌హామ్‌లోని ఆస్టన్ యూనివర్సిటీకి చెందిన బృందం ప్రామాణిక ఆప్టికల్ ఫైబర్‌ను వినియోగించి సెకనుకు 301 టెరాబిట్ల(టీబీపీఎస్) (9000 హెచ్‌డీ సినిమాలకు సమానం) ఇంటర్నెట్ వేగాన్ని సృష్టించారు. సగటు బ్రాడ్‌బాండ్ ఇంటర్నెట్ స్పీడ్ కన్నా ఇది దాదాపు 45 లక్షల రెట్లు ఎక్కువ అని పరిశోధకులు తెలిపారు. ఈ స్పీడ్ ద్వారా ఇంటర్నెట్ మూవీ డాటాబేస్(ఐఎండీబీ)లో ఉన్న ప్రతి సినిమానీ కేవలం ఒక్క నిమిషంలోపే డౌన్‌లోడ్ చేయవచ్చు. ఒక కొత్త ఆప్టికల్ ప్రాసెసింగ్ పరికరాన్ని అభివృద్ధి చేయడం ద్వారా వీరు ఇంటర్నెట్ స్పీడ్‌లో ఈ రికార్డును సాధించారు. సాధారణంగా ఇండ్లు, కార్యాలయాల్లో ఇంటర్నెట్ కనెక్షన్ కోసం వినియోగించే ఆప్టికల్ ఫైబర్‌ను వినియోగించే ఈ స్పీడ్‌ను అందుకున్నట్టు ఆస్టిన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఐయాన్ ఫిలిప్స్ తెలిపారు.




# హైదరాబాద్ చేతిలో ముంబై ఓటమి..

## రెండుగా చీలిన ముంబై ఇండియన్స్.. హార్దిక్ మాట వినని రోహిత్ గ్రూప్!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (2024) చరిత్రలో ముంబై ఇండియన్స్ జట్టు చెత్త రికార్డును మూట గట్టుకుంది. ఏకంగా 5 సార్లు ఐపీఎల్ ఛాంపియన్ గా నిలిచిన ముంబైపై సన్ రైజర్స్ హైదరాబాద్ ఏకంగా టోర్నీ చరిత్రలోనే అత్యధిక స్కోరు నమోదు చేసింది. బుధవారం (మార్చి 27) రాత్రి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ బౌలర్లను చితక బాదుతూ హైదరాబాదీ బ్యాటర్లు ఏకంగా 277 పరుగులు చేశారు. అనంతరం బ్యాటర్లు ధాటిగానే ఆడినా లక్ష్యం మరీ ఎక్కువైపోవడంతో ముంబై ఇండియన్స్ జట్టు 31 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ ఓటమి తర్వాత ముంబై జట్టు యజమాని ఆకాష్ అంబానీ రోహిత్ శర్మను కలిశాడు. వీరి మధ్య సుదీర్ఘ చర్చలు కూడా జరిగాయి. ఇప్పుడు ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ఐపీఎల్ ప్రారంభానికి ముందు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించి హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలను అప్పగించింది. కానీ పాండ్యా సారథ్యంలోని ముంబై ఇండియన్స్ తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆశించిన



స్థాయిలో రాణించలేదు. ముఖ్యంగా ముంబై ఇండియన్స్ జట్టు ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు అందించిన అపఖ్యాతిని మూటగట్టుకోవడం ఆ ఫ్రాంచైజీని తీవ్రనిరాశకు గురిచేసింది.

ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ ఓనర్లు ఆకాష్ అంబానీ, నీతా అంబానీలు రోహిత్ శర్మతో జట్టు పరిస్థితిపై చర్చించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారడంతో క్రికెట్ అభిమానులు, నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. హార్దిక్ పాండ్యాను కెప్టెన్సీ నుంచి తప్పిస్తారని, మళ్లీ రోహిత్ కే పగ్గాలు కట్టబెడతారంటూ ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 277 పరుగులు చేసింది. హైదరాబాద్ తరఫున హెన్రిక్ క్లాసెన్ అజేయంగా 80 పరుగులు చేశాడు. 34 బంతుల్లో 7 సిక్సర్లు, 4 ఫోర్లు బాదాడు. అభిషేక్ శర్మ 63 పరుగులతో, ట్రావిస్ హెడ్ 62 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. బదులుగా భారీ లక్ష్య ఛేదనలో ముంబై 246 పరుగులు మాత్రమే చేసింది. తిలక్ వర్మ ఇన్నింగ్స్ 64 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ముంబై బౌలర్లను పరిశీలిస్తే.. పీయూష్ చావ్లా 2 ఓవర్లలో 34 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీశాడు. షమ్స్ ములానీ 2 ఓవర్లలో 33 పరుగులు ఇచ్చాడు. మఫాకా 4 ఓవర్లలో 66 పరుగులు ఇచ్చాడు.



## హెన్రిచ్ క్లాసెన్ పిచ్చికొట్టుడు..

ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ శివమెత్తిన విషయం తెలిసిందే. 34 బంతుల్లో అతను 80 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతన్ని ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. అతని స్ట్రయిక్ రేట్ 235.29గా ఉంది. క్లాసెన్ ఓ వైపు భారీ షాట్లతో అలరిస్తుంటే, మరో వైపు స్టాండ్స్‌లో ఉన్న అతని 15 నెలల కూతురు చేతుల్లో జెండా పట్టుకుని చీర్స్ చెప్పింది. ఎస్ఆర్‌హెచ్ జెండాతో క్లాసెన్ కూతురు తన తండ్రిలో ఉత్సాహాన్ని నింపింది. ఆ ఘటనకు చెందిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఆ వీడియోను హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టు తన సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేసింది. ఆ వీడియోను ఓసారి వీక్షించండి.

# స్కాలర్‌షిప్ కోసం క్రికెటర్‌నయ్యా..



ఐపీఎల్ 17వ సీజన్‌లో యువ పేసర్లు అదరగొడుతున్నారు. అరంగేట్రంలోనే తమ సత్తా చూపిస్తున్నారు. వీళ్లలో దక్షిణాఫ్రికా యువ పేసన్ నంద్రె బర్గర్ ఒకడు. ఈ యంగ్ స్పీడ్‌స్టర్ రాజస్థాన్ రాయల్స్‌కు ఆడుతున్నాడు. ట్రెంట్ బౌల్ట్‌తో బంతి పంచుకున్న బర్గర్ పవర్ ప్లేలో తొలి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ పై నిప్పులు చెరిగాడు. అయితే.. తాను అనుకోకుండా క్రికెటర్ అయ్యానని బర్గర్ చెప్పాడు. పై చదువులకు స్కాలర్‌షిప్ వస్తుందని క్రికెట్‌ను ఎంచుకున్నా అని వెల్లడించాడు.

'క్రికెట్ ఆడేవాళ్లకు స్కాలర్‌షిప్ ఇస్తామని విట్స్(విట్స్‌వాటర్స్‌రాండ్) యూనివర్సిటీ ప్రకటించింది. వాళ్ల ఐడియా నాకెంతో నచ్చింది. అయితే.. నేను మాత్రం ఎన్నడూ క్రికెటర్ అవ్వాలనుకోలేదు. కానీ స్కాలర్‌షిప్ వస్తే ఉచితంగా చదువుకోవచ్చు. అందుకని నేను ఆ చాన్స్ మిస్ చేసకోవద్దనే ఆలోచనతో బంతి అందుకున్నా. నా చదువుకు క్రికెట్ ఎంతో తోడ్పడింది' అని బర్గర్ తెలిపాడు.

క్రికెట్ ట్రయల్స్‌లో ఇరగదీసిన బర్గర్ 2014లో విట్స్ యూనివర్సిటీలో సీటు సంపాదించాడు. అక్కడ అతడు సైకాలజీ మేజర్ కోర్సులో చేరాడు.అప్పటి నుంచి బర్గర్ క్రికెట్‌ను వదల్లేదు. భారత పర్యటనతో టెస్టుల్లో అరంగేట్రం చేసిన ఈ స్పీడ్‌స్టర్ పొదుపైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. రెండు టెస్టుల్లో 11 వికెట్లు పడగొట్టి అదరహో అనిపించాడు.

ప్రస్తుతం బర్గర్ మూడు ఫార్మాట్లలో రాణిస్తున్నాడు. అంతేకాదు అతడిని మరింత ప్రోత్సహించేందుకు దక్షిణాఫ్రికా క్రికెట్ ఈమధ్యే సెంట్రల్ కాంట్రాక్ట్ కూడా ఇచ్చింది. సఫారీ భవిష్యత్ స్టార్‌గా ఎదురుగుతన్న బర్గర్ ఈ ఏడాది టీ20 వరల్డ్ కప్‌లో కీలకం కానున్నాడు. ఐపీఎల్ 17వ సీజన్ మినీ వేలంలో రాజస్థాన్ జట్టు బర్గర్‌ను రూ.50 లక్షలకు కొన్నది.

# రసెల్‌కు భయపడి ఆ బౌలర్‌పై వేటు..

## కేకేఆర్ తో ఆడే ఆర్‌సీబీ తుది జట్టు ఇదే!

ఐపీఎల్ 17వ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో సమరానికి సిద్ధమైంది. చిన్నస్వామి స్టేడియం వేదికగా శుక్రవారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓటమిపాలైన బెంగళూరు సొంత మైదానంలో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఉత్సాహంతో ఉంది. అదే జోరులో కేకేఆర్‌ను ఓడించాలని కసిగా బరిలోకి దిగుతోంది.

అయితే భీకర బ్యాటింగ్ లైనప్ ఉన్న కోల్‌కతాను కట్టడిచేయడానికి ఆర్సీబీ ప్రత్యేక ప్రణాళికలు రచిస్తోంది. తుది జట్టు కూర్పు గురించి ప్రత్యేక దృష్టి పెట్టింది. కేకేఆర్‌లో రసెల్, రింకూ సింగ్ వంటి భారీ హిట్టర్లు ఉన్నారు. బౌండరీలు దగ్గరగా ఉండే చిన్నస్వామి స్టేడియంలో వాళ్లు మరింత ప్రమాదకరం. మరోవైపు బెంగళూరు బౌలింగ్ లైనప్ ఆందోళన కలిగిస్తోంది.

### అల్జారీ జోసెఫ్ ఔట్

రూ.11.50 కోట్లు వెచ్చింది కొనుగోలు చేసిన అల్జారీ జోసెఫ్ నిరాశపరుస్తున్నాడు. పంజాబ్ మ్యాచ్‌లో పది ఎకానమీ రేటుతో పరుగులు సమర్పించుకున్నాడు. అంతేగాక జోసెఫ్ షార్ట్ బాల్స్‌నే ఎక్కువగా సంధిస్తున్నాడు. చిన్నస్వామిలో రసెల్ షార్ట్ బంతులను సులువుగా స్టాండ్స్‌కు తరలించగలడు. అందుకే కేకేఆర్‌తో జరిగే మ్యాచ్‌లో జోసెఫ్‌కు బదులుగా టోప్లే లేదా ఫెర్గూసన్‌ను జట్టులోకి తీసుకురావాలని ఆర్సీబీ యాజమాన్యం భావిస్తోంది. కానీ టోప్లే ఎడమచేతి వాటం బౌలర్. ఇప్పటికే లెఫ్టార్మ్ పేసర్ యశ్ దయాల్ జట్టులోనే ఉన్నాడు.

ఫెర్గూసన్ ఎంట్రీ

అంతేగాక ఎడమచేతి వాటం స్పిన్నర్ మయాంక్ దగార్ కూడా జట్టులో ఉన్నాడు. మరోవైపు కేకేఆర్ జట్టులో రింకూ సింగ్, వెంకటేశ్ అయ్యర్, నితీశ్ రాణా, సునీల్ నరైన్ వంటి బ్యాటర్లు లెఫ్ట్ హ్యాండర్సే. దీంతో టోప్లేకు బదులుగా లాకీ ఫెర్గూసన్ జట్టులోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పైగా ఈ ఏడాది ఫెర్గూసన్ టీ20ల్లో మంచి ఫామ్‌లో ఉన్నాడు. పాకిస్థాన్, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌ల్లో ఈ న్యూజిలాండ్ పేసర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. బ్యాటింగ్ లైనప్‌ను అలానే కొనసాగించాలని ఆర్సీబీ మేనేజ్మెంట్ భావిస్తోంది.

### ఆధిక్యం ఎవరిది?

ఐపీఎల్‌లో ఆర్సీబీ, కేకేఆర్ 32 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. బెంగళూరు 14, కోల్‌కతా 18 మ్యాచ్‌ల్లో గెలిచింది. కేకేఆర్‌పై ఆర్సీబీ అత్యధిక స్కోరు 213, అత్యల్ప స్కోరు 49. అలాగే బెంగళూరుపై కోల్‌కతా అత్యధిక స్కోరు 222, అత్యల్ప స్కోరు 84. గత సీజన్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఆర్సీబీపై కేకేఆర్‌దే పైచేయి. 2022లో ఆడిన ఒక్క మ్యాచ్‌లో బెంగళూరు గెలిచింది.

### రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తుది జట్టు (అంచనా)

డుప్లెసిస్ (కెప్టెన్), విరాట్ కోహ్లి, కామెరూన్ గ్రీన్, రజత్ పటిదార్, గ్లెన్ మాక్స్‌వెల్, దినేశ్ కార్తీక్, అనుజ్ రావత్, లాకీ ఫెర్గూసన్, మయాంక్ దగార్, మహ్మద్ సిరాజ్, యశ్ దయాల్.

ఇంపాక్ట్ ప్లేయర్: మహిపాల్ లోమ్రర్.




# విహారికి షోకాజ్ నోటీస్..

## కెప్టెన్సీ కోల్పోయాక ఇదే ఫస్ట్

విహారికి షోకాజ్ నోటీస్..
కెప్టెన్సీ కోల్పోయాక ఇదే ఫస్ట్

క్రికెటర్ హనుమా విహారి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. క్రికెస్ అసోసియేషన్ తాజాగా విహారికి షోకాజ్ నోటీస్ పంపింది. అర్థాంతరంగా కెప్టెన్సీ నుంచి వైదొలగడంతో పాటు భవిష్యత్‌లో ఆంధ్రాకు ఆడనని చెప్పడానికి కారణం ఏంటో చెప్పాలని ఆదేశించింది. ఈ విషయాన్ని మరింత పెద్దది చేయకూడదని ఏసీఏ భావిస్తోందని ఏసీఏ అధికారి ఒకరు తెలిపారు.

'గత నెలలో విహారి ఎందుకు అలాంటి కామెంట్స్ చేశాడో తెలుసుకోవాలి అనుకుంటున్నాం. ఇప్పటివరకూ అతడు మమ్మల్ని కాంటాక్ట్ కాలేదు. అతడు ఏమైనా చెప్పదలచుకునేందుకు ఇదొక మంచి అవకాశం. ఆంధ్రా క్రికెట్‌కు విహారి చేసిన సేవను మేము గుర్తిస్తున్నాం. అతడు దేశవాళీలో పలు స్థానాల్లో ఆడాడు' అని సదరు అధికారి చెప్పాడు.

ఆస్ట్రేలియాలో 2021-22లో భారత జట్టు టెస్టు సిరీస్ నెగ్గడంలో విహారి కీలక పాత్ర పోషించాడు. అయితే.. గాయం కారణంగా ఆ తర్వాత జట్టుకు దూరమయ్యాడు. అయితే.. దేశవాళీలో ఆంధ్రా క్రికెట్ జట్టు తరఫున సంచలన ప్రదర్శన చేశాడు. కానీ, అనూహ్య పరిస్థితుల్లో కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. అంతేకాదు భవిష్యత్‌లో ఆంధ్రా జట్టుకు ఆడనని వెల్లడించాడు. 'ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నన్ను ఎంతో వేధనకు గురి చేసింది. నా ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసింది. ఓ రాజకీయ నాయకుడి కుమారుడి కోసం నన్ను బలి చేశారు' అని విహారి తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చాడు. దాంతో, ఆంధ్రా క్రికెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే.

రంజీ ట్రోఫీ 2023-24 క్వార్టర్ ఫైనల్లో ఆంధ్రా జట్టు ఓడిపోయింది. మధ్యప్రదేశ్ చేతిలో 4 పరగుల తేడాతో పరాజయం పాలైంది. ఈమ్యాచ్ అనంతరం విహారి తాను ఆంధ్రా జట్టును వీడుతున్నట్టు పోస్ట్ పెట్టాడు. రాజకీయ బలమున్న పృథ్వీ రాజ్‌కు వత్తాసు పలికి తనను కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలని ఒత్తిడి తెచ్చారని ఆదేదనకు గురయ్యాడు. విహారి ఆంధ్రా తరఫున 37 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. అంతకంటే ముందు అతడు హైదరాబాద్‌కు ఒక సీజన్ మొత్తం ప్రాతినిధ్యం వహించాడు.

# రాష్ట్రాన్ని రాబందుల్లా దోచుకున్నది మీరే కదా

- కృత్రిమ కరువు సృష్టిస్తుంది బిఆర్ఎస్ వారే
- ఫోన్ ట్యాపింగ్ కేసులో పీకల్లోతు కష్టాల్లో కుటుంబ సభ్యులు
- అధికారం కోల్పోయిన బాధలో మతిభ్రమించి మాట్లాడుతున్న బావ బామ్మర్దులు
- కాలేశ్వరాన్ని కామధేనువుగా వాడుకున్నది మీరే కదా
- కాలేశ్వరంలోని 10 టిఎంసిల నీరు సముద్రంలోకి వదిలేసింది మీ ప్రభుత్వ హయాంలోనే
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మాజీ మంత్రి,సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తంగళ్ళపల్లి లో మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని మాట్లాడడం చూస్తే అసలు వారికి బుద్ధుండే మాట్లాడుతున్నారా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలో విలేకరులతో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కేటీఆర్ మాట్లాడిన మాటలు చూస్తుంటే వారికి మతి భ్రమించి, అధికారం కోల్పోయిన భ్రమలో తన నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. ఒకవైపు తన సోదరి కవిత లిక్కర్ స్కామ్ లో తీహార్ జైల్లో జైలో ఉందని, ఫోర్జరీ,ఛీటింగ్ కేసులో సంతోష్ రావు, బావ బామ్మర్దులు హరీష్ రావు కేటీఆర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లు ఫోన్ ట్యాపింగ్ కేస్ లో రోజుకు ఒక కథనం వినిపిస్తున్న వేళ మతి కోల్పోయి మాట్లాడుతున్న మాటలు తప్ప ఇంకోటి కాదన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం చలికాలంలో ఏర్పడిందని, వేసవికాలం అయిపోయి వర్షాకాలంలో వర్షాలు పడకుంటే కరువు వచ్చిందంటే ఒక అర్థం ఉంటుంది కానీ ఇప్పుడు వర్షాలు పడడం లేదని వాళ్ళు చేస్తున్న వాదనలో నిజం లేదన్నారు.వాళ్ళ మాటలు చూస్తుంటే బావా బామ్మర్దులు కలిసి రాష్ట్రంలో కృత్రిమ కరువు సృష్టించాలని కంకణం కట్టుకున్నారని అనిపిస్తుందన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో కేవలం మీ కుటుంబ సభ్యుల బాగుపడ్డారు తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మీరు చేసింది ఎంలేదన్నారు..మీ కుటుంబ సభ్యులు అవినీతి అక్రమాలు కేసుల్లో పీకల్లోతుకి మునిగిపోయారన్నారు. ఫోన్ టాపింగ్ విషయంలో కల్వకుంట్ల కుటుంబం బందీ అయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి చుట్టూ సుమారు రెండు కిలోమీటర్ పరిధిలో ఎవరే మాట్లాడుతున్నారో విన్న మీరు ఈరోజు నైతికథ గురించి మాట్లాడడం చూస్తే విడ్డూరంగా ఉందన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తూ భార్యాభర్తలు మాట్లాడుకునే మాటలు వింటూ వ్యాపారస్తుల మాటలు వింటూ రాజకీయ నాయకుల మాటలు వింటూ సినీ ప్రముఖుల మాటలను కూడా విన్నారని అవి తెలంగాణ ప్రజలకు తెలిసి ఆ కేసులో ఎక్కడ అరెస్ట్ అవుతాము అని భయంతో నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. అసలు రాష్ట్రంలో కృత్రిమ కరువు బిఆర్ఎస్ వారే సృష్టిస్తున్నారని లక్షల కోట్ల ప్రజాధనంతో కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి అది కృంగిపోగానే పది టీఎంసీల నీటిని సముద్రంలోకి విడిచి పెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. రెండుసార్లు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తే ప్రతిపక్ష నాయకుని హోదాలో కేసీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు.. ప్రజలు బిఆర్ఎస్ వారి మాటలు నమ్మే రోజులు పోయాయని రాష్ట్రంలో కరువు రావాలని బిఆర్ఎస్ కోరుకుంటున్నారని అన్నారు. గత పాలకులకు ముందు చూపు లేకపోవడం వల్ల శ్రీకృష్ణ జలాలను పక్క రాష్ట్రం వారికి అప్పజెప్పారని అన్నారు.. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి ప్రజలపై 6 లక్షల 67 వేల కోట్ల భారం మోపరన్నారు. ప్రజలు బిఆర్ఎస్ వారు చేస్తున్న ఆరోపణలను నమ్మొద్దని ఇంత కష్టకాలంలో కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటుంది అన్నారు. 6 గ్యారంటీలపై వారు చేస్తున్న ఆరోపణలు చూస్తే నవ్వొస్తుంది అన్నారు. రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత ప్రయాణంతోపాటు ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంచామన్నారు.. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నామని, 500 కే సిలిండర్ తో పాటు ప్రతి నియోజకవర్గానికి 3600 ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామన్నారు.. తంగళ్ళపల్లి లో కేటీఆర్ మాట్లాడిన మాటలు ఖండిస్తున్నామన్నారు.. వారి వెంట పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు సాగరం వెంకటస్వామి,సంగ స్వామి,కూరగాయలు కొమురయ్య, కనికరపు రాకేష్, కూర దేవయ్య, పుల్కం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయం చేయాలి

## మల్టీ జోన్ – 1 ఐజీ వి రంగనాథ్

- లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
ప్రజలకు పోలిసు అధికారులు అందు బాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, బాధితులకు న్యాయం జరిగినప్పుడే పోలీసులు ప్రజల మన్ననలు పొందుతారని మల్టీ జోన్ -1 ఐజి శ్రీ ఏ.వి రంగనాథ్ గారు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి కిరణ్ ఖరే గారితో కలిసి పోలిసు అధికారులతో లోక్ సభ ఎన్నికలతో పాటు, నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్పి కిరణ్ ఖరే భూపాలపల్లి



జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితి అసెంబ్లీ నియోజకవర్గాలు పార్లమెంటు నియోజకవర్గ పరిధి, పోలింగ్ లోకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, జిల్లాలో ఉన్న ఓటర్లు, ఎన్నికల సందర్భంగా సెక్యూరిటీ ప్లాన్ తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐజి కి వివరించారు. అనంతరం ఐజి ఏ.వి రంగనాథ్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలిసు అధికారులు, సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించ డానికి అధికారులందరూ సమిష్టిగా సమర్దవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని, ఎవరైనా చట్ట వ్యతిరేఖ చర్యలకు దిగితే కఠినంగా వ్యవహరించాలని పోలీసులను ఆదేశించారు. అలాగే క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఐజి పేర్కొన్నారు. విధినిర్వహణలోఅలసత్వం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెండింగ్ ఉన్న నాన్ బేలబుల్ వారెంట్స్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని, ల్యాండ్ కేసులు, సివిల్ కేసులలో, ఎస్ఓపి ప్రకారం పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ఓల్డ్ పెండింగ్ ఉన్న కేసులలో ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తిచేసి త్వరగా డిస్పోజల్ చేయాలన్న ఐజి లాంగ్ పెండింగ్ కేసులపై రివ్యూ నిర్వహించి సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పీ నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సీఐలు, నరేష్ కుమార్, మల్లేష్, రాజేశ్వరావు, నాగార్జున రావు, వసంత్ కుమార్, రామకృష్ణ, రవీందర్, రిజర్వు, ఇన్స్పెక్టర్ లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు

# ఫోన్ ట్యాపింగ్‌లో తవ్వేకొద్దీ అక్రమాలు !



**డెస్క్, నేటిధాత్రి:**
తెలంగాణలో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తవ్వే కొద్దీ సంచలన విషయాలు బయటికొస్తున్నాయి. ఇందులో ప్రధానంగా నాటి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తన అధికారం నిలుపు కోవడంతో పాటు..విపక్ష పార్టీలను సర్వనాశనం చేయడం..బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడడం, వ్యాపారుల వద్ద డబ్బులు లాగడం వంటి అనేక అక్రమాలకు పాల్పడ్డట్లుగా విచారణలో బయటపడుతోంది. ప్రాంతీయ పార్టీలు ఎంతగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతాయనడానికి కెసిఆర్ ప్రభుత్వ ఫోన్ ట్యాపింగ్ పెద్ద ఉదాహరణ. అందుకే వరుసగా రెండోసారి విజయం సాధించారు. మూడోసారి కూడా విజయం తప్పదన్న ధీమాలో ఉన్నా లెక్క తప్పింది. ఇప్పుడు నాటి అక్రమాలు ఒక్కోటి వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేయడమే గాకుండా, అవినీతి అక్రమాలకు పాల్పడ్డ నేతగా కెసిఆర్ చరిత్ర సృష్టించారు. ఇందుకు మూల్యం చెల్లించుకున్నారు. ఇంకా చెల్లించుకోబోతున్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఇప్పటికే దర్యాప్తులో కీలక విషయాలను రాబట్టిన ఉన్నతాధికారులు మరింత వేగం పెంచారు. ఈ కేసులో మరో ఇద్దర్ని.. పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. బంజారాహిల్స్ పోలిస్ స్టేషన్‌లో ఆ ఇద్దర్నీ పోలీసు అధికారులు విచారిస్తున్నారు. కాగా ఈ ఇద్దరు కూడా పోలీసు అధికారులే కావడం గమనార్హం. ఆ ఇద్దరు అధికారులను అదుపులోనికి తీసుకున్న పోలీసులు.. లోతుగా విచారణ చేపడుతున్నారు. ముఖ్యంగా.. ఈ కేసులో నిందితుడైన ప్రణీత్‌రావుతో ఉన్న సంబంధాలపై దర్యాప్తు బృందం ఆరా తీస్తోంది. విచారించిన తరవాత ఆ ఇద్దరు అధికారులను అరెస్ట్ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కాగా.. ప్రణీత్‌కు సహకరించిన ప్రతి ఒక్కర్నీ విచారించాలని దర్యాప్తు బృందం యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్షాల మధ్య తీవ్ర స్థాయిలోనే మాటల యుద్ధం జరుగుతోంది. ట్యాపింగ్ వ్యవహారంలో వీరు కూడా కీలక పాత్రధారులు అని తెలుస్తోంది. ఎస్ఐబీ కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పక్క రాష్ట్రాలను కూడా తాకినట్లు దర్యాప్తు అధికా రులు గుర్తించారు. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు.ఇప్పటికే మాజీ బిజెపి ఎమ్మెల్యే డిజిపికి ఫిర్యాదు చేశారు. తానే మొదటి బాధితుడినని అన్నారు. కెసిఆర్,కెటిఆర్, హరీష్ రావులపై విచారణ కోరారు. ఇకపోతే ఇది వ్యాపారవర్గాలను బెదరించి సొమ్ము చేసుకోవడానికి కూడా ఉపయోగించారు. సినిమాల్లో జరిగినట్లుగానే ఇదంతా జరగడం ఆశ్యరకరంగా ఉంది. రియల్ ఎస్టేట్ పరంగా కీలకమైన జోన్లు కావడంతో.. ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు భూదందాలు, సెటిల్‌మెంట్లు చేసి, విధేయతను చాటుకున్నారని సమాచారం. సదరు డీసీపీ గత ప్రభుత్వ పెద్దలకు సమీప బంధువు కావడంతో.. సీపీ స్థాయి అధికారి కూడా ఆయన చర్యలను పెద్దగా పట్టించుకునే వారు కాదని భావిస్తున్నారు. ఎస్ఐబీలో సేవలందించిన 15 మంది అధికారులు, సిబ్బందికి ఈ కేసుతో సంబంధాలున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. వీరంతా ఏళ్ల తరబడి ఇంటెలిజెన్స్‌లో పాతుకు పోయినట్లు తెలుస్తోంది. కొందరైతే ఎస్పీ,డీఎస్పీ స్థాయిలో పదవీ విరమణ చేసినా..ఓఎస్డీలుగా కొనసాగారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు శివారు కమిషనరేట్‌నూ తాకిన సంగతి తెలిసిందే.ఇప్పటికే హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా పనిచేసిన రాధాకిషన్ రావు పేరు వెలుగులోకి రాగా.. తాజాగా శివారు కమిషనరేట్‌లో టాస్క్‌ఫోర్స్ మాదిరి విభాగానికి(ఎస్వోటీ) ఇన్‌చార్జిగా వ్యవహరించిన డీసీపీ పాత్రను దర్యాప్తు అధికారులు గుర్తించారు. నాన్-క్యాడర్ అధికారే అయినా.. ఆయన ఆ కమిషనరేట్‌లో రియల్ ఎస్టేట్ పరంగా అత్యంత కీలకమైన దాదాపు అన్ని జోన్లకు డీసీపీగా పనిచేసినట్లు సమాచారం. సదరు అధికారి తన టీమ్‌తో కలిసి రూ.కోట్లలో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు పంజాగుట్ట పోలీసులు అనుమానిస్తున్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో కార్యాలయం కేంద్రంగా సాగిన అక్రమఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనికి ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ (ఐటీఏ)ను కూడా జత చేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. పంజగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదైనప్పుడు, ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్నల అరెస్టు సమయంలో ఈ చట్టంలోని సెక్షన్ల మేరకు ఆరోపణలు లేవు. తాజాగా ఈ చట్టాన్ని జోడించిన అధికారులు ఈ మేరకు నాంపల్లి కోర్టుకు మెమో ద్వారా సమాచారమిచ్చారు. మరోపక్క ఈ కేసులో నిందితులపై నేరం నిరూపించ డానికి అవసరమైన చర్యలను సిట్ అధికారులు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఎస్ఐబీలో ఎలక్ట్రీషియన్‌గా పని చేసిన టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్‌ను సాక్షిగా చేర్చారు. ట్యాపింగ్‌పై ఎస్ఐబీ అదనపు ఎస్పీ డి.రమేష్ ఫిర్యాదు మేరకు పంజగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ప్రణీత్ రావు, ఇతరులపై ఈ నెల 10న కేసు నమోదైంది. దీనికి సంబంధించిన ప్రాథమిక సమాచార నివేదికలో పోలీసులు మూడు చట్టాల్లోని తొమ్మిది సెక్షన్ల కింద ఆరోపణలు చేశారు. ఐపీసీ, పీడీపీపీ, ఐటీ చట్టాల్లోని సెక్షన్లు చేర్చారు. కాగా ఈ నెల 13న ప్రణీత్ అరెస్టు తర్వాత కోర్టులో రిమాండ్ కేసు డైరీని సమర్పించిన అధికారులు.. ఇందులో ఓ సెక్షన్ తగ్గించి ఎనిమిదింటి కిందే ఆరోపణలు చేశారు. ఎస్ఐబీని చాలాకాలం పాటు పదవీ విరమణ పొంది ఓఎస్డీలుగా పనిచేస్తున్న వాళ్లే నడిపినట్లు తెలిసింది. ఇలాంటి దాదాపు 15 మంది అధికారులను ఆధారంగా చేసుకుని కథ నడిపినట్లు సమాచారం. ఓ మాజీ డీఐజీ, ముగ్గురు మాజీ ఎస్పీలు, ఐదుగురు అదనపు ఎస్పీలు ఇందులో కీలకంగా పనిచేశారని తెలుస్తోంది. అయితే ప్రభుత్వం మారిన తరవాత ప్రభాకర్‌రావుతో పాటే వీళ్లు కూడా రాజీనామా చేసి వెళ్లిపోయారు. సాధారణంగా ఎస్ఐబీ లాంటి సున్నిత విభాగాల్లో మాజీ అధికారులను, ప్రైవేట్ వ్యక్తులను కీలక స్థానాల్లో ఉంచరని, అయితే ప్రభాకర్‌రావు స్వయంగా ఓఎస్డీ కావడంతో ఎస్ఐబీలో ఓఎస్డీలతో పాటు ప్రైవేట్ వ్యక్తుల రాజ్యం నడిచిందని ఓ అధికారి వ్యాఖ్యానించారు. మరోపక్క ప్రణీత్‌రావుకు ట్యాపింగ్ వ్యవహారంలో ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు సహకరించినట్లు సిట్ తేల్చింది.

# గండిపేట గోదాంలో అగ్నిప్రమాదం.. 25 కార్లు దగ్ధం



**డేస్క్,నేటిధాత్రి:**
రంగారెడ్డి జిల్లా గండిపేట సమీపంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఖానాపూర్‌లోని ఓ కార్ల గోదాంలో భారీగా మంటలు చెలరేగాయి. అగ్ని కీలలు ఎగిసిపడటంతో గోదాంలో ఉన్న కార్లన్నీ మంటల్లో తగలబడ్డాయి. గోదాంలో 25 కార్లు ఉండగా.. అవన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి. భారీ మంటల కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్నారు. కాగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఈ ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# లాడ్జిలో 50 కిలోల గంజాయి పట్టివేత

## పోలీసులను నెట్టేసి పారిపోయిన నిందితుడు



**హైదరాబాద్, నేటిధాత్రి:**
గంజాయి రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలను ముమ్మరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో లాడ్జిలో గంజాయిని నిల్వ చేశారనే సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేపట్టారు. సికింద్రాబాద్ గోపాలపురంలోని ఓ లాడ్జిలో 50 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిందితుడు పోలీసులను నెట్టేసి పారిపోయాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బండ్లగూడ ఇన్‌స్పెక్టర్ సహా.. ఎస్సై, కానిస్టేబుల్ సస్పెండ్

- ఉత్తర్వులు జారీ చేసిన నగర పోలీసు కమిషనర్..
- ఓ కేసు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వేటు




**చాంద్రాయణగుట్ట, నేటిధాత్రి:**
సీఆర్‌పీఎఫ్ మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టిన నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నివేదిక ఆధారంగా బుధవారం బండ్లగూడ పీఎస్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ షాకీర్ అలీ, ఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రమేశ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. చాంద్రాయణగుట్ట సీఆర్‌పీఎఫ్ క్యాంపస్‌కు చెందిన రిటైర్డ్ జవాన్ ముఖలింగం ప్రస్తుతం ఫలక్‌నుమా ఎస్పీవోగా విధులు నిర్వర్తిస్తున్నాడు. అతడి కారు ముందు మద్యం మత్తులో ఉన్న నలుగురు సీఆర్‌పీఎఫ్ జవాన్లు మూత్ర విసర్జన చేసే ప్రయత్నం చేశారు. గమనించిన ముఖలింగం తన కారు ముందు మూత్ర విసర్జన చేయవద్దని మందలించాడు. మాకే అడ్డు చెబుతావా.. అంటూ జవాన్లు ముఖలింగంపై దాడి చేశారు. దెబ్బలకు అతడు కేకలు వేయడంతో ఇంట్లో ఉన్న ముఖలింగం భార్య (మహిళా కానిస్టేబుల్) బయటకు వచ్చి, భర్తపై జరుగుతున్న దాడిని అడ్డుకునే ప్రయత్నం చేసింది. ఆ జవాన్లు ఆమె పైకూడా దాడి చేశారు. దీంతో భార్యాభర్తలిద్దరూ జనవరి నెలలో బండ్లగూడ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ మహ్మద్ షాకీర్ అలీ, ఎస్సై వెంకటేశ్వర్లు నిందితులకు 41ఏ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చారు. అయితే, కేసు నమోదు చేసి చాలా రోజులు అవుతున్నప్పటికీ నిందితులపై చర్యలు తీసుకోలేదని.. న్యాయం చేయాలని కోరుతూ బాధితులు పలుమార్లు స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు సరైన సమాధానం చెప్పకపోవడంతోపాటు బాధితులతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడారు. ఇన్‌స్పెక్టర్ మహ్మద్ షాకీర్ అలీ, ఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రమేశ్ మాట్లాడిన మాటలను బాధితులు రికార్డు చేసి, సీపీ శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. బాధితులు రికార్డ్ చేసిన వాయిస్‌ను విన్న సీపీ విచారణ చేపట్టి.. ముగ్గురిని సస్పెండ్ చేశారు.

# సీసీఎంబీతో ఫ్రాన్స్ పరిశోధన సంస్థ ఒప్పందం




**సిటీబ్యూరో, నేటిధాత్రి:**
హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యూలార్ బయాలజీతో ఫ్రాన్స్‌కు చెందిన మెడికల్ రీసెర్చ్ సంస్థ పాస్చర్ ఒప్పందం కుదుర్చుకున్నది. వైద్యా, ఆరోగ్య రంగంలో పరిశోధనల్లో సీసీఎంబీ సాయం అందించనుంది. గురువారం సీసీఎంబీ డైరెక్టర్ వినయ్ నందికూరితో ఫ్రాన్స్ ఎంబసీ దౌత్యవేత్త థిరీ మాథౌ ప్రత్యేకంగా భేటీయ్యారు. ఈ మేరకు పాస్చర్ ఒప్పందంపై ఇరువురి మధ్య చర్చలు జరిగినట్లుగా తెలిపారు. కాగా ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందం వైద్య, ఆరోగ్య రంగంలో జరిగే పరిశోధనల్లో కీలక పాత్రను పోషిస్తుందన్నారు.






# "ప్రసాద్ రెడ్డి"తో పోటీ పడలేం!

## కొండలాంటి 'పొంగులేటి'ని 'ఢీ' కొట్టలేం!

- బలమైన కాంగ్రెస్ తో కలబడలేం.
- ఖమ్మంలో కారు ప్రయాణం కష్టమే.
- ఖమ్మం కమల వికాసం గగనమే.
- ప్రతిపక్ష అభ్యర్థుల అంతరంగం
- టికెట్ వద్దని మొరపెట్టుకున్నాం.
- పోటీలో వుండాలని మాత్రమే బరిలో నిలిచాం.
- చోద్యం చూడడానికి ప్రచారం చేస్తున్నాం.
- ప్రసాద్ రెడ్డితో పోటీ..పోశమ్మ గుడి ముందు పొట్టేలే..



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

హైదరాబాద్,నేటిధాత్రి:

ఖమ్మం జిల్లాలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ప్రకటనైతే జరిగింది కాని, పొంగులేటి ప్రసాద్‌రెడ్డితో పోటీ పడాలంటే జంకుతున్నారు. బిఆర్ఎస్, బిజేపిల అభ్యర్థులు తమకు కనీసం డిపాజిట్ అయినా దక్కుతుందా? అన్న సందేహం వ్యక్తం చేస్తున్నారు. తనకు వద్దని ఎంత వారించినా, మొత్తుకున్నా బిఆర్ఎస్ టికెట్ కేటాయించి, నిప్పులో తోసినంత పని చేసిందని నామా నాగేశ్వరరావు మధనపడుతున్నట్లు సమాచారం. ఖమ్మంలో గతంలో వున్న పరిస్థితులు ఇప్పుడు లేవన్న సంగతి తెలిసి కూడా ప్రసాద్ రెడ్డితో పోటీ పడడం అంటే పోషమ్మ గుడి ముందు పొట్టేలును కట్టేసినట్లే అని అనుకుంటున్నారట. గత మూడు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లాను ఊడ్చేసింది. ప్రతిపక్షాలకు స్ధానం లేకుండా చేసింది. బిఆర్ఎస్ పరిస్ధితే అలా వుందంటే బిజేపి పరిస్దితి మరీ అధ్వాహ్నంగా వుంది. ఎందుకంటే ఒక దశలో మంత్రి పొగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బిజేపి నేతలు ఎంత వేడుకున్నా, ఆయన ఆ పార్టీలో వెళ్లడానికి ఇష్టపడలేదు. ప్రజల నాడిని తెలిసిన నాయకుడుగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి మంచి పేరుంది.అందుకే బిఆర్ఎస్ నుంచి బైటకు వచ్చి, కాంగ్రెస్‌లో చేరారు. అందులోనూ ఎంతో చాణక్యం ప్రదర్శించారు. తన బలమేమిటో శాసనసభ ఎన్నికల్లో చూపించాడు. కాంగ్రెస్‌ను ఖమ్మం జిల్లాకు కంచుకోటను చేశాడు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీతో నిండిపోయిన ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌ను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంలో మంత్రి పొంగులేటి చేసిన కృషి అంతా ఇంతా కాదు. గత నాలుగు దశాబ్ధాల కాలంలో ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అంత శక్తివంతమైన నాయకుడు లేరు. ఈ మధ్య కాలంలో జిల్లాపై అంత పట్టున్న మరో నాయకుడు లేడు. గత శాసనసభ ఎన్నికల ముందు ఆయన చెప్పింది చేశాడు. బిఆర్ఎస్‌ను అసెంబ్లీ గేటును తాకనివ్వని శపథం చేశాడు. నిలబెట్టుకున్నాడు. అంతే కాదు కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో నిలబెట్టేంత పెద్ద సభను ఖమ్మంలో ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించే ప్రయత్నం గొప్పగా చేశాడు. గతంలో ఎన్నడూ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన సభ లాంటిది జరగలేదు. ఖమ్మం జిల్లాలోనే చరిత్రలోనే నిలిపిపోయేంత సభ ఏర్పాటు చేసి, పార్టీకి నభూతో నభవిష్యతి అన్న అనే రీతిలో ఊపు తెచ్చాడు. అదీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజకీయం. అలాంటి జిల్లాలో ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో ప్రతిపక్షాల పోటీ చేయడం అంటే తమను తాము నిర్వీర్యం చేసుకోవడమే తప్ప, మరొకటి కాదు.

### తమను కలుస్తున్న అనుచరులతో,పార్టీ శ్రేణులతో బిజేపి, బిఆర్ఎస్ అభ్యర్థులు భవిష్యత్తును ఊహించుకుంటేనే ముచ్చెమటలు పడుతున్నాయని అంటున్నారట.

గతంలో జరిగిన ఎన్నికలన్నీ ఒక ఎత్తేతే ఈ ఎన్నికలు మరో ఎత్తు అని చెప్పుకుంటున్నారట. ఇక్కడ పొంగులేటి కుటుంబం కదిలించలేనంత బలంగా తయారైంది. అన్నకు తోడుగా తమ్ముడు, తమ్ముడికి అండగా అన్న అన్నట్లు జిల్లా మొత్తం మీద పట్టుసాధించారు. గత శాసన సభ ఎన్నికలే కాదు,గతంలో బిఆర్ఎస్‌లో వున్నప్పుడు కూడా అంతే. రాజకీయం శ్రీనివాస్‌రెడ్డి చూస్తే, క్షేత్ర స్ధాయి పర్యవేక్షణ మొత్తం ప్రసాద్ రెడ్డే చూసేవారు. తన అన్న శ్రీనివాస్ రెడ్డిదాకా ఎలాంటి సమస్య రాకుండా చూసుకునేవారు. జిల్లా మొత్తం ఆయన కనుసన్నల్లో నడిపేంత రాజకీయం కూడా ప్రసాద్ రెడ్డిది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా, ముందు సమస్య చెప్పుకునేది ప్రసాద్ రెడ్డికే అన్నది చాలా మందికి తెలుసు. అలా శ్రీనివాస్‌రెడ్డి తమ్ముడిగా ప్రజలకు బాగా చేరువయ్యారు. కార్యకర్తలకు చేదోడు వాదోడుగా వుంటూ వస్తున్నారు. అందుకే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పార్టీ మారిన వెంటనే ఖమ్మం జిల్లాలో గులాబీ శ్రేణులన్నీ కాంగ్రెస్ కండువా కప్పుకున్నాయి. అంటే కార్యకర్తలను ఆయన ఎంత బాగా చూసుకుంటారన్నది దీంతోనే అర్ధమౌతోంది. గతంలో శ్రీనివాస్‌రెడ్డి ఏ నియోకజవర్గం నుంచి పోటీ చేస్తారన్నదానిపై స్పష్టత లేకపోవడంతో పాటు, జిల్లా రాజకీయాల మీద ఆయను పూర్తి పట్టుకోసం అన్ని ప్రాంతాల కార్యకర్తలను సమానంగా చూసుకున్నారు. అదే ఇప్పుడు పొంగులేటి కుటుంబానికి కలిసివస్తోంది.

### నిజానికి పొంగులేటి కుటుంబం ఒక్క ఖమ్మం జిల్లాకే పరిమితమైన నాయకత్వం కాదు.

మంత్రి శ్రీనివాస్‌రెడ్డి వైసిపి నుంచి 2014లో పార్లమెంటుకు పోటీ చేసిన క్రమంలోనే ఆయన తెలంగాణ మొత్తం తిరిగారు. వైసిపి అభ్యర్థులకు మద్దతుగా నిలిచారు. వైసిపి.తెలంగాణ అధ్యక్షుడుగా తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు ఆయన పరిచమయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా ఎంతో మంది అనుచరులు వున్నారు. దాంతో ఆయన రాష్ట్ర నాయకుడిగా అప్పుడే గుర్తింపు పొందారు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ఆయన వైసిపినుంచి ఎంపిగా గెలవడమే కాదు, ఇద్దరు శాసన సభ్యులను కూడా ఖమ్మంలో గెలిపించుకున్నాడు. అప్పుడే అంతటి శక్తివంతమైన నాయకుడుగా పేరు పొందిన పొంగులేటి గతపదేళ్ల కాలంలో ఖమ్మం జిల్లాను శాసించే నాయకుడిగా ఎదిగారు. బిఆర్ఎస్ పొంగులేటి ప్రాతినిధ్యాన్ని, ప్రాధాన్యతను ఎంత తగ్గించాలని చూసినా, ఆయన ప్రాభవం పదిరెట్లు పెరిగిందే తప్ప తగ్గలేదు. అందుకే ఇప్పుడు ఖమ్మం జిల్లాలో ఎదురులేని నాయకుడయ్యాడు. తిరుగులేని శక్తిగా రాజకీయాలను శాసిస్తున్నారు. అలాంటి నాయకుడి తమ్ముడైన ప్రసాద్‌రెడ్డి ఖమ్మం పార్లమెంటు బరిలో వుండగా ప్రతిపక్షాలకు ఓట్లు ఎన్ని వస్తాయో ముందే ఊహించొచ్చు.

### ఎట్లా చూసినా ఖమ్మంలో వార్ వన్ సైడే వుంటుందనేది నిర్వివాదాంశం.

ఖమ్మం మొత్తం కాంగ్రెస్ కంచుకోటగా మారిపోయింది. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజకీయంతో నిండిపోయింది. ఇక ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకే. మరోవైపు ఖమ్మం జిల్లా నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కవున్నారు. మంత్రులుగా తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వున్నారు. ముగ్గురు క్యాబినేట్ మంత్రులు వుండగా ఖమ్మంలో కాంగ్రెస్ గెలుపు గురించి ఆలోచించాల్సిన అవసరం వుంటుందా? మెజార్టీ మీదే లెక్కలుంటాయి. ఎంత మెజార్టీ వస్తుందని అంచాలుంటాయి. అంతే తప్ప ప్రతిపక్షాల గురించి చర్చే కనిపించదు. వినిపించదు. అందుకే మేం పోటీ చేయమంటూ అభ్యర్థులు ఎంత మొత్తుకున్నా ప్రతిపక్ష పార్టీలు నిలబెడుతున్నాయి. టికెట్లు ప్రకటించాయి. అంతే కాదు ఖర్చు మొత్తం మేమే పెట్టుకుంటాం.. అంటూ పార్టీలు భరోసా కూడా ఇచ్చాయి. అయినా పూలమ్ముకున్న చోట కట్టెలమ్ముకున్నట్లు గతంలో గెలిచిన చోట ఓడిపోవడం రాజకీయ పతనానికి దారి వేసుకున్నట్లే అని నామా భయపడుతున్నారట. గెలుస్తామని నమ్మకం వున్నప్పుడు పోటీ చేయొచ్చు. కనీసం గట్టి పోటీ ఇస్తామన్న విశ్వాసం వున్నప్పుడైనా పోటీ చేయొచ్చు. కాని అసలు పోటీ చేయడం వృదా అని తెలిసి పోటీ చేయడం వల్ల ఎలాంటి లాభం వుండదు. ఎన్నికల ఖర్చు పార్టీ పెట్టుకుంటుందని ఎంత చెప్పినా ఎన్నికల సమయంలో ఎలా వుంటుందో తెలియనంత అమాయకుడు కాదు నామా? అందుకే టికెట్ వద్దంటూ వేడుకున్నాడట. పొంగులేటి రాజకీయం చూసి జంకుతున్నాడట. ఏది ఏమైనా ఖమ్మంలో కాంగ్రెస్ గాలి బలంగా వీస్తోంది. ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్‌వాళ్లే కావడం గమనార్హం. మరోవైపు కార్యకర్తలు కూడా ఎంతో ఉత్సాహంతో వున్నారు. శ్రేణులు ఎంతో దూకుడుగా పనిచేస్తున్నారు. శాసన సభ ఎన్నికలు అయిపోయిన నాటి నుంచి ప్రసాద్ రెడ్డి ప్రజల్లోనే వుంటున్నారు. కార్యకర్తలకు తోడుగా వుంటున్నారు. ప్రజలకు మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లాలో ప్రజల సాధక బాధకాలలో పాలు పంచుకుంటున్నారు. అందువల్ల ప్రసాద్‌రెడ్డికి టికెట్ వస్తే ఆయన గెలుపు మామూలుగా వుండదంటున్నారు. తెలంగాణలోనే చరిత్ర తిరగరాసే రికార్డు సొంతమయ్యేలా మెజార్టీకోసం కృషి చేస్తున్నారు.

మీరు మన నేటిధాత్రిలో
ఈ వార్తను వినడానికి,చదవడానికి
క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999